# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి: 14 సంచిక: 01 జనవరి 2025 వెల: రూ. 5/-

# జర్నలిస్టు ముఖేష్




# కిరాతక హత్య



ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రచురించిన 2025 మీడియా డైరీని ఆవిష్కరించిన సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి



కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్‌ను కలసి జిల్లాలో పోలీసులు అక్రమంగా కేసులు బనాయించి జర్నలిస్టులను వేధిస్తున్నారని ఫెడరేషన్ జిల్లా నాయకులు వినతిపత్రం అందజేసిన దృశ్యం



కర్నూలు జిల్లాలో జర్నలిస్టులపై పోలీసులు కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు



జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక రచయిత ఎ.అమరయ్యను సత్కరిస్తున్న దృశ్యం

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 14 జనవరి 2025 సంచిక: 1**


## లోపలి పేజీల్లో...


భారతీయ జర్నలిజం ధృవతార ఎంసి పుస్కకావిష్కరణ ..... 4
జర్నలిస్టు ముఖేష్ కిరాతక హత్య ............ 5
ఎపిడబ్ల్యుజెఎఫ్ డైరీ ఆవిష్కరణ.............................. 6
మానికొండ స్ఫూర్తితో జర్నలిస్టులు ఉద్యమించాలి! ........................ 7
తప్పు నాదే క్షమించండి ............ 8
మానికొండ పేరిట ప్రభుత్వ అవార్డు......................... 10
మీడియా ప్రసారమాధ్యమ రంగాల్లో మెరుగైన అవకాశాలు ..................... 11
ఇది మాజీ ఎమ్మెల్యే కుమారుడి వరుస ................................ 12
తమిళనాడులో జర్నలిస్టుల కుటుంబ సంక్షేమ నిధి ------------ 13
జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటి ఎన్నికలు ..................... 14
మీడియా స్వేచ్ఛ అణచివేత తగదు...... 19
జర్నలిస్టులకు రాజీవ్ స్వగృహ ఇళ్ళు..... 21



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

జి.ఆంజనేయులు
ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్
ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు
వి.గోపి
వి.రామారావు
ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు
కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి
వి.భక్తవత్సలం
ఒ.శాంతి
ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు
జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

**డిజైనర్:**



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# జర్నలిస్టులపై ఎడతెగని దాడులు!

దేశంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు అంతూదరీ లేకుండా పోతున్నది. బెదిరింపులు, భయభ్రాంతం చేయడం చిన్నమాట. హత్యచేయడానికి ఎంతమాత్రం వెనుకాడ్డం లేదు. చత్తీస్‌గడ్‌లో ఎన్‌డిటివి విలేకరిగా పనిచేస్తూ స్థానికంగా బస్తర్ జంక్షన్ పేరుతో యూట్యూబ్ నడుపుతున్న జర్నలిస్టులు అత్యంత కిరాతకంగా కాంట్రాక్టరు కిరాయిమూకలు హత్య చేశాయి. హత్యచేసిన తీరు ఆ ప్రాంతంలోనే కాదు దేశంలోని జర్నలిస్టులను భయభ్రాంతం చేసేందుకు ఉద్దేశించినట్టుగా ఉంది. అక్రమాలను వెలికితీస్తే, వాటి జోలికొస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని చెప్పినట్టుగా ఉంది. ముఖేష్ చావు కిరాతం, భయానకం. తలపగులగొట్టి, పక్కటెముకలు విరిచి, గుండెను బయటకు లాగి ఛిద్రం చేసి, కాలేయాన్ని ముక్కలు ముక్కలు చేసి అత్యంత క్రూరంగా ముఖేష్ చంపారు. మృతదేహాన్ని సెప్టిక్ ట్యాంకులో కుక్కేశారు. 2025 ఆరంభంలో ఈ వ్యవస్థ జర్నలిస్టులకు ఇచ్చిన బహుమతి. రోడ్డు కాంట్రాక్టులో అవినీతి జరుగుతున్నదని చెప్పినందుకు ముఖేష్ అందుకున్న ప్రతిఫలమిది. ముఖేష్ సమాజానికి ఎంతో చేశాడు. బస్తర్ పరిసర ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేశాడు. పోలీసుల్ని, అధికారుల్ని నక్సలైట్లు అపహరిస్తే తోటి జర్నలిస్టుల సహకారం తీసుకుని నక్సలైట్లతో చర్చలు జరిపి వారిని నిర్బంధం నుంచి బయటకు తెచ్చాడు. ముఖేష్ హత్యతోనే జర్నలిస్టులపై దాడులు మొదలుకాలేదు. ఇక్కడితో ఆగిపోయే అవకాశం లేదు. మిగిలిన ప్రాంతాల్లోని జర్నలిస్టులు కూడా తరతమ బేధాలతో ఇటువంటి దాడులనే ఎదుర్కొంటున్నారు. భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా చెప్పుకుంటున్నప్పటికీ మీడియా స్వేచ్ఛ విషయంలో చాలా వెనుకబడి ఉన్నామని గణాంకాలను బట్టి తెలుస్తున్నది. ప్రపంచ దేశాల్లో మనస్థానం151. నియంతృత్వ పాలనలో ఉన్న దేశాల్లో కూడా మీడియా స్వేచ్ఛలో మనదేశం కంటే మెరుగైన పరిస్థితిలో ఉన్నాయి. ఇక దేశంలోని పలు రాష్ట్రాల్లో జర్నలిస్టుల రక్షణ చాలా అధ్వాన్నంగా ఉంది. సంఘవ్యతిరేకశక్తులు, మతతత్వవాదులకు వత్తాసు పలికే శక్తులు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, మాఫియా ముఠాల నాయకుల నుంచి ఎదురవుతున్న ప్రమాదాలు ఎన్నో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ఎమ్మెల్యేలు, వారి పిల్లలకు కూడా జర్నలిస్టులు చులకనగానే కనిపిస్తున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ప్రచురితమైన వార్తలకు సంబంధించి పోలీసులు కేసులు బనాయిస్తున్నారు. వ్యవస్థలో కీలకపాత్ర వహించే అన్ని వర్గాలకు చట్టబద్ధమైన రక్షణ ఉంది. విధినిర్వహణలో ఉండే చిన్నస్థాయి ప్రభుత్వ ఉద్యోగికి కూడా చట్టబద్ధమైన రక్షణ ఉంది. అటువంటి రక్షణ జర్నలిస్టులకు ఉంటే కొంతవరకు దాడుల నుంచి రక్షణ లభిస్తుంది.

# భారతీయ జర్నలిజం ధృవతార ఎం సి పుస్తకావిష్కరణ



భారతీయ జర్నలిజంలో ధృవతారగా వెలిగిన మానికొండ చలపతిరావు భావితరాలకు మార్గదర్శి అని మేఘాలయ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొట్టు శేఖర్ కొనియాడారు. అత్యున్నత వృత్తి ప్రమాణాలకు, నైతిక విలువలకు ఆయన పెట్టింది పేరని కీర్తించారు. అటువంటి మహనీయునిపై తెలుగులో వచ్చిన ఏకైక సంకలం బహుశా ఇదేనని అన్నారు. భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పేరిట సీనియర్ జర్నలిస్టు ఆకుల అమరయ్య రాసిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ ప్రచురించిన ఈ పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్ యూసుఫ్ గూడలోని మహమ్మద్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ సభకు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మానికొండ చలపతిరావు జర్నలిజం వృత్తి ప్రమాణాలతో పాటు జర్నలిస్టుల జీవన స్థితిగతుల మెరుగుదలకు చేసిన అపార కృషిని వివరించారు. జర్నలిస్టులకు ఇవాళ అంతో ఇంతో వృత్తిపరమైన భద్రత, వేజ్ బోర్డు, ప్రెస్ కౌన్సిల్ వచ్చిందంటే అది మానికొండ చలపతిరావు ఆనాడు చేసిన పోరాట ఫలితమేనని చెప్పారు. భారత తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో మానికొండ చలపతిరావు ఎలియాస్ ఎంసీకి 33 ఏళ్ల పరిచయం ఉందని, నెహ్రూ స్థాపించిన నేషనల్ హెరాల్డ్ పత్రికకు 3 దశాబ్దాలకు పైగా సంపాదకత్వం వహించినా ఏనాడూ ఎడిటోరియల్ వ్యవహారాలలో యాజమాన్యాన్ని తలదూర్చనివ్వని ధీరుడు మానికొండ చలపతి రావు, పద్మభూషణ్ లాంటి అవార్డును సైతం ఆయన తిరస్కరించారని వక్తలు కొనియాడారు. ఈ పుస్తకంలోని 30 వ్యాసాలు ఒక్కొక్కటి ఒక్కో ఆణిముత్యమని కొట్టు శేఖర్ అన్నారు.

నెహ్రూ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన కేవీ రఘునాధరెడ్డి చెప్పినట్టు మానికొండను తూచడానికి ఎవరి వద్దా తూనికరాళ్లు లేవని పుస్తక రచయిత అమరయ్య అన్నారు.

పుస్తకావిష్కరణ అనంతరం పుస్తక రచయితను మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీలు కఠారి అప్పారావు, అరవా రామకృష్ణ, చందు జనార్దన్, పి.రామమోహన్ నాయుడు తదితరులు సన్మానించారు.

# జర్నలిస్టు ముఖేష్ కిరాతక హత్య

## కాంట్రాక్టర్ ఘాతుకం



చత్తీస్‌గడ్‌లో జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్ కిరాతక హత్య దేశంలోనే సంచలనం సృష్టించింది. 2025 జర్నలిస్టులను భయభ్రాంతం చేసే రీతిలో ఆరంభమైంది. రోడ్డు కాంట్రాక్టుల్లో అవినీతిని బయటపెట్టినందుకు అతన్ని దుండగులు కిడ్నాప్ చేసి దారుణంగా హత మార్చారు. ఈ కేసులో ఇప్పటికి ముగ్గురిని అరెస్టు చేశారు. వారిలో కీలక నిందితుడిని పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఈ కేసులో ఒళ్ళు గగుర్పొడిచే అంశాలు వెలుగు చూస్తున్నాయి. ముఖేష్ మృతదేహానికి పోస్టుమార్టం ముగించిన వైద్యులు కీలక వివరాలు వెల్లడించారు. తమ వృత్తి జీవితంలో ఇంతటి భయానక హత్యను ఎన్నడూ చూడలేదని ఇద్దరు కంటే ఎక్కువ మంది హత్యలో పాల్గొన్నట్లు డాక్టర్లు అనుమానం వ్యక్తం చేశారు. హంతకులు ముఖేష్‌ను దారుణంగా కొట్టి గుండెను చీల్చి బయటకు తీసినట్లు తమ పరీక్షల్లో తేలింది. అతని కాలేయం నాలుగు ముక్కలైనట్లు గుర్తించారు. తలపై 15 చోట్ల ఎముకలు విరిగిపోయాయని పక్కటెముకలు ఐదు చోట్ల విరిగాయని నిర్ధారించారు. ముఖేష్ అదే ప్రాంతంలోని గంగలూరు నుంచి హిరోలి వరకు 120 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కథనం ప్రసారం చేశారు. తొలుత 50 కోట్లతో పిలిచిన టెండర్, పని చేపట్టిన అనంతరం 120 కోట్లకు చేరుకుందని తన కథనంలో పేర్కొందని తెలిపారు. ఈ కథనం ప్రసారమైన తర్వాత ముఖేష్ అదృశ్యమయ్యాడు. జనవరి ఒకటో తేదీ రాత్రి నుంచి ఇంటి నుంచి వెళ్లిన ముఖేష్ అదృశ్యం కావడంతో ఆయన సోదరుడు రాకేష్ చంద్రాకర్ ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి తర్యాప్తు చేపట్టారు. విచారణలో బీజాపూర్ లోని రోడ్డు ప్రాజెక్టు కాంట్రాక్టర్ సురేష్ చంద్రాకర్ ఇంటి ఆవరణలోని సెప్టిక్ ట్యాంక్‌లో శవమై కనిపించాడు. పచ్చబొట్టు ఆధారంగా అతన్ని గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని అరెస్టు చేశారు. వీరిలో రితేష్, దినేష్‌లు మృతునికి బంధువులే. ఈ కేసులో కీలక నిందితుడైన కాంట్రాక్టర్ సురేష్ చంద్రాకర్‌ను పోలీసులు హైదరాబాదులో అరెస్ట్ చేశారు. అతను ముఖేష్‌కు సమీప బంధువు. హత్య జరిగిన రోజు నుంచి సురేష్ కూడా అదృశ్యం కావడంతో పోలీసులు అతనిపై నిఘా వేశారు. చివరకు హైదరాబాదులో తన డ్రైవర్ ఇంట్లో నక్కినట్లు గుర్తించి అరెస్టు చేశారు. సిసి కెమెరాల సమాచారం, మొబైల్ ఫోన్ల ద్వారా ఆచూకీ తెలుసుకుని నిందితుని పట్టుకున్నారు. ముఖేష్ టెలిఫోన్ సిగ్నల్ ఆధారంగా ఎస్పీ విచారణ ప్రారంభించారు. బీజాపూర్ లోని కాంట్రాక్టరు ఇంటి వద్ద ముఖేష్ ఫోన్ సిగ్నల్ ఆగిపోయింది. అక్కడి సెప్టిక్ ట్యాంక్‌పై సిమెంట్ పూత పూసిన ఆనవాళ్లు కనిపించాయి. దీంతో అనుమానం వచ్చిన పోలీసులు అక్కడ తవ్వకాలు జరపగా ముఖేష్ చంద్రాకర్ శవం కనిపించింది. కాకపోతే కొద్ది రోజుల క్రితం రోడ్డు పనులు నాణ్యత లేకుండా జరిగాయని ముఖేష్ వార్తను ప్రచురించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే సురేష్‌కు చెందిన బ్యాంక్ ఖాతాలను సీజ్ చేసి అక్రమంగా నిర్మిస్తున్న యార్డును ధ్వంసం చేశారు. అతని భార్యను సైతం అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

33 ఏళ్ల ముఖేష్ చంద్రకర్ అనేక వార్త ఛానళ్లలో జర్నలిస్టుగా పనిచేశారు. చత్తీస్‌గడ్‌లో పలు సందర్భాల్లో కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బందిని మావోయిస్టులు కిడ్నాప్ చేస్తే ముఖేష్ అడవుల్లోకి వెళ్లి చర్చల ద్వారా వారిని విడిపించిన ఘటనలు ఉన్నాయి. 2021 ఏప్రిల్ లో బీజాపూర్ సుక్మా జిల్లాల సరిహద్దులో తెర్రెన్ సమీపాన ఎదురుకాల్పుల్లో 22 మంది జవాన్లను మావోయిస్టులు హతమార్చి సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ రాకేష్ సింగ్‌ను

కిడ్నాప్ చేశారు. ఉన్నతాధికారులు, జవాన్ కుటుంబీకుల వినతితో మావోయిస్టులతో చర్చలు జరిపి జవాన్‌ను బయటకు తీసుకువచ్చారు. అంతకుముందు బీజాపూర్‌కు చెందిన వారిని కిడ్నాప్ చేస్తే సహచర జర్నలిస్టులతో కలిసి ఆయన మావోయిస్టులతో చర్చలు జరిపి విడిపించారు.

అతని మృతదేహం లభ్యం కావడంతో భారతీయ ప్రెస్ వాచ్‌డాగ్‌లు, స్థానిక జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణకు చట్టం తీసుకురావాలని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (డి.యు.జె), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ)లు సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. చంద్రాకర్ హత్యను ఖండిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. చంద్రకర్ హత్య అనుమానంపై ఆందోళన వ్యక్తం చేసిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, "కేసు వాస్తవాలు" పై నివేదిక ఇవ్వాలని ఒక ప్రకటనలో కోరింది.

స్థానిక బస్తర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మనీష్ గుప్తా ఈ సంఘటనను "చీకటి అధ్యాయం"గా అభివర్ణించారు రాష్ట్రంలో ప్రమాదకరమైన వాతావరణంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు మెరుగైన భద్రత కల్పించాలని పోలీసులు, ప్రభుత్వానికి పిలుపునిచ్చారు.

ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ చంద్రకర్ మరణాన్ని "హృదయ విదారకమైనది" అని అభివర్ణించారు. బాధ్యులకు "కఠినమైన శిక్ష" విధిస్తామని హామీ ఇచ్చారు. భారతదేశం జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంగా మిగిలిపోయిందని గ్లోబల్ మీడియా వాచ్‌డాగ్ రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ తెలిపింది.

పౌరహక్కుల సంఘం ఆగ్రహం

జర్నలిస్టుల రక్షణకు చట్టం తీసుకురావాలని ఛత్తీస్ఘడ్ లో స్వతంత్ర జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్యను పౌరహక్కుల సంఘం, జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండించాయి ఈ హత్య ఘటనపై న్యాయ విచారణ జరిపి నిందితులందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బాధ్యత వహించాలని ఆ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు హైదరాబాదులో జనవరి 8న ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎం నారాయణ రావు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు సెక్రటరీ జనరల్ ఎన్ కొండయ్య మాట్లాడుతూ చంద్రాకర్ హత్య పత్రిక స్వేచ్ఛకు గొడ్డలిపెట్టులా ఉందన్నారు. ఈ హత్యతో ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ట దిగజారిందని ప్రపంచదేశాల్లో భారత ర్యాంక్ 151 వద్ద నిలిచిందని, నిరంకుశ రాచరిక దేశాలు మనకంటే ముందున్నాయని అన్నారు. విధినిర్వహణలో ఉండే జర్నలిస్టులకు విధినిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి చట్టబద్ధ రక్షణ ఉంటుందో అలాంటి చట్టబద్ధ రక్షణ అవసరమని చెప్పారు.

# ఏపీడబ్ల్యుజేఎఫ్ మీడియా డైరీ ఆవిష్కరణ



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) 2025 మీడియా డైరీని జనవరి 1వ తేదీ బందరురోడ్డులో గల క్యాంపు కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆవిష్కరించారు. అందరికీ ఉపయోగకరమైన సమాచారంతో క్రమం తప్పకుండా మీడియా డైరీని తీసుకొస్తున్నందుకు ఫెడరేషన్కు అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని హామీ ఇచ్చారు. వీలయినంత త్వరగా జర్నలిస్టులకు అక్రిడిటేన్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. త్వరలో అక్రిడిటేన్ల జీవో వస్తుందని, కమిటీలలో యూనియన్లకు తప్పనిసరిగా ప్రాతినిధ్యం కల్పించాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. తొలుత ఫెడరేషన్ నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు కొండబాబుతో పాటు మంత్రి అడిషనల్ పిఎస్ ప్రొఫెసర్ అనిత, పిఆర్వో రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి. నాథన్, జిల్లా నాయకులు చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.




# మానికొండ స్ఫూర్తితో జర్నలిస్టులు ఉద్యమించాలి!

## భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభలో వక్తలు

ప్రస్తుత సంక్షోభ సమయంలో జర్నలిస్టులు మరోసారి పాత్రికేయ ఉద్యమ పితామహుడు మానికొండ చలపతి రావు చూపిన దారిలో ఐక్యంగా తమ గళాన్ని వినిపించాల్సిన ఆవశ్యకత ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సీనియర్ జర్నలిస్టు ఆకుల అమరయ్య రాసిన భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభ జనవరి 5వ తేదీ హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. నేషనల్ ఎలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఏ.జే), హైదరాబాద్ ప్రెస్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభకు ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో సీనియర్ జర్నలిస్టు, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్. వినయ్ కుమార్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, ఎమెస్కో ప్రచురణాలయం సంపాదకులు జి.వల్లీశ్వర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల్ నాయుడు, సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, నందిరాజు రాధాకృష్ణ, ఆకాశదర్శన్ ప్రోగ్రామ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకుడు వలేటి గోపిచంద్, ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్, పీకాక్ క్లాసిక్స్ సంపాదకుడు ఏ.గాంధీ, సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాశ్, మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ ట్రస్టీ పి.రామమోహన్ నాయుడు తదితరులు ప్రసంగించారు.

**ఎంసీ చరిత్ర నేటి తరానికి ఆదర్శం**

మానికొండ చలపతిరావు ఎలియాస్ ఎంసీ జీవితం నేటి జర్నలిస్టు తరం ఆదర్శంగా తీసుకోవాలని, ప్రస్తుత సంక్షోభ సమయంలో ఎంసీపై పుస్తకాన్ని తీసుకురావడం ముదావహం అని జి.వల్లీశ్వర్ అన్నారు. ఎంసీ లాంటి వాళ్ళు ఉద్యమించడం వల్లే నేడు ఈ మాత్రమైనా జర్నలిస్టులకు వేతనాలు, భద్రత ఉందన్నారు. జర్నలిస్టులకు వేతన బోర్డు రావడం వెనుక మానికొండ చలపతిరావు కృషి అపారమని, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో, ఆయన కుమార్తె ఇందిరా గాంధీతో ఉన్న పరిచయాన్ని తన సొంతానికి కాకుండా యావత్ జర్నలిస్టుల శ్రేయస్సు కోసం వినియోగించిన మహనీయుడు ఎంసీ అని కొనియాడారు. ఈ పుస్తకాన్ని ప్రచురించిన మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.

**పత్రికా స్వేచ్ఛంటే యజమానుల స్వేచ్ఛ కాదన్న ఎంసీ**

సంపాదకులు చెప్పిందే వేదంగా నడిచిన కాలంలో మానికొండ చలపతిరావు 30 ఏళ్లపాటు జవహర్ లాల్ నెహ్రూ పెట్టిన నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారని వినయ్ కుమార్ చెప్పారు. నైతిక విలువలు, వృత్తిపట్ల అంకిత భావం, పాఠకులకు సులువుగా అర్థమయ్యే రీతిలో రాయడం వంటి లక్షణాలను నేటి జర్నలిస్టులు నేర్చుకోవాలని సలహా ఇచ్చారు. జేబులో రాజీనామా లేఖను పెట్టుకుని ఎంసీ... నెహ్రూతో మాట్లాడేవారని, పత్రికా స్వేచ్ఛంటే యజమానుల స్వేచ్ఛ కాదని, వార్తలు స్వేచ్ఛగా రాసేందుకు జర్నలిస్టులకు ఉండాల్సిన స్వేచ్ఛ అని మానికొండ వాదించేవారని చెప్పారు. నేటి పత్రికా యాజమాన్యాలు ప్రభుత్వాలకు పూర్తిగా సరెండర్ అయి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి జర్నలిస్టులు మరోసారి ఉద్యమించి తమకున్న హక్కుల్ని కాపాడుకోవాలన్నారు.

మరో సీనియర్ జర్నలిస్టు నందిరాజు రాధాకృష్ణ

మాట్లాడుతూ అన్ని యూనియన్లు ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని, అందుకు ఎంసీని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

వి.గోపీచంద్ మాట్లాడుతూ ఎంసీ అంటే ఎవరో గుప్పెడు మందికి కూడా తెలియని స్థితిలో నేటి జర్నలిస్టులు ఉన్నారని, భావి తరాలకు మానికొండ చలపతిరావు చేసిన సేవలు తెలియాలంటే ఆయన పేరిట ప్రతి ఏటా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంసీ పుస్తకాన్ని ప్రచురించడం వెనుకున్న ఉద్దేశాన్ని మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ నిర్వాహకుడు పి.రామమోహన్ వివరించారు.

లబ్ధప్రతిష్టులైన ఎంసీ లాంటి జర్నలిస్టుల పేరిట ఎటువంటి కార్యక్రమం నిర్వహించినా సహకరించేందుకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల్ వివరించారు. సభా హక్కుల పేరిట పత్రికా స్వేచ్ఛను హరించేందుకు వీలు లేదని గళమెత్తిన వాడు ఎంసీ అని టైమ్స్ ఆఫ్



ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్ అన్నారు. పాశం యాదగిరి మాట్లాడుతూ ఎంసీని కొలవడానికి లేదా తూయడానికి ఎవరి వద్దా తూనిక రాళ్లు లేవని, నెహ్రూను మించిన వాడు ఎంసీ అని కొనియాడారు.

పుస్తక రచయిత అమరయ్య మాట్లాడుతూ ఈ దేశంలో పద్మభూషణ్ లాంటి అవార్డును తిరస్కరించిన ఏకైక జర్నలిస్టు మానికొండ చలపతి రావు అని అన్నారు. విపరీతంగా పుస్తకాలు చదివిన ప్రపంచ ప్రముఖులు ఇద్దరే ఇద్దరని, వారిలో బ్రిటన్ మాజీ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ఒకరు కాగా రెండో వ్యక్తి మన తెలుగువాడు, జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావేనని వివరించారు. ఈ పుస్తకాన్ని తీసుకురావడంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు సభకు స్వాగతం పలికారు. ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య వందన సమర్పణ చేశారు.

# తప్పు నాదే క్షమించండి

## జర్నలిస్టు మోహన్ రంజిత్‌తో మోహన్‌బాబు



జర్నలిస్టుపై దాడి ఘటనలో సినీనటులు మోహన్ బాబు తన తప్పును అంగీకరించారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్న జర్నలిస్టు రంజిత్, అతని కుటుంబ సభ్యులకు స్వయంగా డిసెంబరు 15వ తేదీ కలిసి క్షమాపణలు చెప్పారు. జల్‌పల్లిలోని తన నివాసం వద్ద తాను చేసిన దాడిలో గాయపడి ఆసుపత్రి పాలైన జర్నలిస్టు రంజిత్‌ను మోహన్‌బాబు, పరామర్శించారు తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లిన ఆయన బాధిత జర్నలిస్టుకు క్షమాపణ చెప్పారు రంజిత్ కుమార్ ఇతర కుటుంబ సభ్యులకి కూడా క్షమాపణలు తెలియజేశారు. ఆరోజు జరిగిన సంఘటనకు తాను బాధపడుతున్నానని అలా జరిగి ఉండాల్సింది కాదని, తప్పు తనదేనని రంజిత్‌తో అన్నారు. క్షమించమని అడగడం తప్ప ఏమీ మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నానని రంజిత్ అతని భార్య పిల్లలకు వివరణ ఇచ్చుకున్నారు. అలాగే రంజిత్ కుమార్తెను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఎత్తుకున్నారు. సారీ తల్లి నా వల్లే మీ నాన్నకు ఈ పరిస్థితి వచ్చిందని ఆ చిన్నారితో అన్నారు. అనంతరం రంజిత్ అతని కుటుంబ సభ్యులతో మాట్లాడి రంజిత్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రెండు కాళ్లు, భుజాలు, కళ్ళకు శస్త్ర చికిత్స చేయించుకున్న తనకు శస్త్ర చికిత్సల బాధ ఎలా ఉంటుందో తెలుసునని ఈ సందర్భంగా వారితో అన్నారు. రంజిత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రంజిత్ కుటుంబానికి అండగా ఉంటానని ఏ సాయం చేయడానికైనా సిద్ధమని హామీ ఇచ్చారు. సుమారు పదిహేను నిమిషాల పాటు మోహన్ బాబు జర్నలిస్టు రంజిత్ వద్ద ఉన్నారు.

# మానికొండ పేరిట ప్రభుత్వ అవార్డు

## విజయవాడ సభలో వక్తల డిమాండ్

భారతీయ జర్నలిజం ఉద్యమ పితామహుడు, జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డును, నూతన రాజధాని అమరావతిలో  స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని  సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ఆకుల అమరయ్య రాసిన 'భారతీయ జర్నలిజం ధ్రువతార మానికొండ చలపతిరావు' పుస్తక ఆవిష్కరణ సభ జనవరి 8వతేదీ విజయవాడ బుక్ ఫెస్టివల్‌లోని చెరుకూరి రామోజీరావు వేదికపై ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ కే శరచ్చంద్ర జ్యోతి శ్రీ అధ్యక్షత వహించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్ తదితరులతో కలిసి కె రామకృష్ణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగువాడు, నేషనల్ హెరాల్డ్ పత్రికకు మూడు దశాబ్దాలపైగా సంపాదకుడిగా పనిచేసిన ఘనమైన వ్యక్తి మానికొండ చలపతిరావు అని కొనియాడారు. తెలుగింట పుట్టి ఇంగ్లీషులో రాణించిన మానికొండ చలపతిరావు జర్నలిజం విలువలకు మారుపేరని కొనియాడారు. అటువంటి మహనీయుని పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఒక స్మారక చిహ్నం ఉండేలా చూడడం నిజమైన నివాళి అవుతుందని వక్తలు అన్నారు. శ్రీకాకుళం జిల్లా అంబకండి నుంచి తన ప్రస్థానం ప్రారంభించిన మానికొండ ఢిల్లీలో ముగించారని, ఆంగ్ల జర్నలిజంలో ఆయనకు ఆయనే సాటి అని చెప్పారు. మానికొండ జీవిత విశేషాలతో వచ్చిన ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని సూచించారు.  పద్మభూషణ్ అవార్డు లాంటి అత్యంత పురస్కారాలను సైతం ఆయన తిరస్కరించారని, అటువంటి నిస్వార్ధపరుడైన జర్నలిస్ట్ కావడం వల్లనే జర్నలిస్టులకు వేతన భద్రత, వేజ్ బోర్డు లాంటి హక్కులు దక్కాయని వక్తలు గుర్తు చేశారు.

కార్యక్రమంలో టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఏం సాగర్ కుమార్, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ వెంకట్రావు, సహకార భూమి సంపాదకుడు షేక్ అక్బర్ పాషా, అమరావతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ సతీష్, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వి. ఆనందం, ఏరువాక సంపాదకులు గారా రాఘవరావు, మిరియాల వెంకట్రావు ఫౌండేషన్ ట్రస్టీ పోతుల హరికృష్ణ, బుక్ ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి మనోహర్ నాయుడు తదితరులు ప్రసంగించారు. చివరిలో పుస్తక రచయిత అమరయ్య మాట్లాడుతూ ఈ పుస్తక రచనలో తన అనుభవాలను వివరించారు.



# కర్నూలు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరం  సందర్భంగా జనవరి 2వ తేదీ జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాను  ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర,నగర అధ్యక్షుడు శివకుమార్ నాయకులు బ్రహ్మయ్య,ఎర్రమల, శివశంకర్,నర్సిరెడ్డి, సుందర్ రాజులు కలిసి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు విద్యలో  ఫీజు రాయితీ అందించడంలో ప్రత్యేక చొరవ తీసుకుని సహకరించారని హర్షం వ్యక్తం చేశారు.జర్నలిస్ట్ ల సమస్యలు పట్ల సహకారం అందించాలని కోరారు.కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు  సమస్యలు ఏదైనా పరిస్కారం చేద్దామన్నారు.

# మీడియా ప్రసార మాధ్యమరంగాల్లో మెరుగైన అవకాశాలు

మీడియా ప్రసారం మాధ్యమాల రంగాల్లో ఉద్యోగాల కల్పనతో పాటు ఔత్సాహిక పారిశ్రామికతల సామర్థ్యాలకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి అన్నారు. భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' నినాదంతో నిర్వహిస్తున్న యువ సంఘం ముగింపు కార్యక్రమం డిసెంబరు 21వ తేదీ విజయవాడ స్కూల్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ యువతకు ఏకత్వంతో వైవిధ్యాన్ని సాంస్కృతిక మార్పిడి అనుభవాత్మక పాఠాలను నేర్పించడంలో ముఖ్యపాత్ర పోషించాలన్న ఉద్దేశంతో ఉత్తరప్రదేశ్ లోని వివిధ జిల్లాలకు చెందిన ఎంపిక చేసిన విద్యార్థులు 40 మంది గత నాలుగు రోజులుగా విజయవాడ స్పా కళాశాల విద్యార్థులతో మమేకం అయ్యారన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు దేశ రాజధానిలో జరుగనున్న వేవ్స్ 2025 యువ సంఘం విధివిధానాలను వివరించారు. వినోదరంగంలో 2.60 ట్రిలియన్ డాలర్ల మార్కెట్లో ఉద్యోగ వ్యవస్థాపక అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా వేవ్స్ సమ్మిట్ దోహదపడుతుందన్నారు. విజయవాడ రిజిస్టర్ అయాన్ మాట్లాడుతూ యువ సంగమాల్లో అనుభవంతో విభిన్న సంస్కృతులపై యువతకు అవగాహన కల్పించామన్నారు. స్పా కళాశాల విద్యార్థి వ్యవహారాల డీన్ వెంకటకృష్ణ కుమార్ సాధు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా విద్యార్థులతో కూచిపూడి, పెడన, మంగళగిరి, కొండపల్లి, ఇంద్రకీలాద్రి, విజయవాడ నగరమంతా పర్యటించామని వివరించారు. కళాశాల రీసెర్చ్ విభాగ ఆచార్యులు భానుచిత్ర, నోడల్ అధికారి జయేష్ భాగవత్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఈ రమేష్ చంద్రలు పాల్గొన్నారు. యువ సంగమంలో పాల్గొన్న యువతకు ధ్రువీకరణ పత్రాలు, కొండపల్లి బొమ్మలు అందజేశారు.

## సోషల్ మీడియా కేసుల్లో యాంత్రిక ఉత్తర్వులు సరికావు

### కిందికోర్టు నిర్ణయాన్ని తప్పు పట్టిన హైకోర్టు

సోషల్ మీడియా పోస్టులను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తూ బిఎన్ ఎస్ సెక్షన్ 111 కింద పోలీసులు పెట్టే కేసుల్లో మ్యాజిస్టేట్లు యాంత్రికంగా రిమాండ్ ఉత్తర్వులు జారీ చేయడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. సెక్షన్ 111 కింద నేరం చేశారనేందుకు ఎలాంటి ఆధారాలను చూపకపోయినా ఆధారాలు ఉన్నాయని మెజిస్ట్రేట్ పేర్కొనడాలని తీవ్రంగా ఆక్షేపించింది. బిఎన్ఎస్ సెక్షన్ 47 కింద నిందితునికి ఇచ్చిన నోటీసుల్లో అరెస్టు కారణాలను దర్యాప్తు అధికారి పేర్కొనకపోయినా ఆధారాలు ఉన్నాయని మ్యాజిస్ట్రేట్ ఉత్తర్వులు ఇచ్చారని తప్పు పట్టింది. ఈ కారణంగా హెబియస్‌కార్పస్ పిటిషన్‌కు విచారణార్హత ఉందని జస్టిస్ రావు రఘునందన్ రావు, జస్టిస్ కుంచెం మహేశ్వరరావుతో కూడిన ధర్మాసనం డిసెంబరు 19వ తేదీ తీర్పు చెప్పింది. సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి తన కుమారుడు వెంకటరమణారెడ్డికి వినుకొండ కోర్టు విధించిన రిమాండ్ ఉత్తర్వులను రద్దు చేయాలంటూ పప్పుల చలమారెడ్డి వేసిన పిటిషన్‌లో కోర్టు ఈ తీర్పు చెప్పింది.

## ఆల్ట్ న్యూస్ సహా వ్యవస్థాపకుడు జుబేర్ అరెస్టుపై స్టే

ఆల్ట్ న్యూస్ సహా వ్యవస్థాపకుడు మహమ్మద్ జుబేర్‌ను అరెస్టు చేయకుండా అలహాబాద్ హైకోర్టు డిసెంబరు 21న స్టే విధించింది. వివాదాస్పద సన్యాసి యతి నర్సింగ్ ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో వివిధ మత గ్రూపుల మధ్య శత్రుత్వం పెచ్చరిల్లా వ్యవహరిస్తున్నారంటూ జుబేర్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముస్లింలు హింసకు పాల్పడాలనే ఉద్దేశంతో అక్టోబర్ మూడు నాటి నర్సింగ్ ఆనంద్ పాత వీడియో క్లిప్‌ను పోస్ట్ చేశారని జుబేర్‌పై యతి నర్సింగానంద్ సరస్వతి ట్రస్టు ప్రధాన కార్యదర్శి పూజిత ఛాగి ఫిర్యాదు చేశారు. పైగా ఎడిట్ చేసిన క్లిప్పులను ఎక్స్‌లో పోస్ట్ చేశారని ఆరోపించారు. మహమ్మద్ ప్రవక్తపై నర్సింగ్ ఆనంద్ చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను జుబేర్ ఖండించారు. నవంబరులో ఘజియాబాద్ పోలీసులు ఈ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. దీనిపై జుబేర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ ఎఫ్ ఐ ఆర్ లను కొట్టివేసి తనకు రక్షణ కల్పించాలని జుబేర్ కోరారు. నర్సింగ్ ఆనంద్‌పై హింసను రెచ్చగొట్టేలా తన పోస్ట్ లేదని ఆయన పేర్కొన్నారు. కేవలం నర్సింగ్ ఆనంద్ చర్యల గురించి పోలీసులను అప్రమత్తం చేయాలన్నది తన ఉద్దేశమని చెప్పారు. దీనివల్ల రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగి అవకాశం లేదని స్పష్టం చేశారు.

# అనంతపురంలో ఆంధ్రప్రభ విలేకరి అక్బర్ వాహనం ధ్వంసం

## గుర్తుతెలియని దుండగుల దాడి

అనంతపురంలో గడిచిన 30 సంవత్సరాలుగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసి, ప్రస్తుతం ఆంధ్రప్రభ బ్యూరో ఇన్చార్జిగా పనిచేస్తున్న అక్బర్ ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని దుండగులు జనవరి 6వ తేదీ రాత్రి దాడి చేసి ధ్వంసం చేశారు. అర్ధరాత్రి వరకు కాపుకాసి అందరూ నిద్రపోయే సమయంలో హీరో హోండా ద్విచక్ర వాహనాన్ని పడేసి దాని మీద రాళ్లు వేసి పగలగొట్టారు. వాహనం మీద ఎక్కి నాట్యం చేస్తూ మరో వ్యక్తి సెల్ ఫోన్ ద్వారా వీడియో తీశాడు. గడిచిన రెండు రోజులుగా అనంతపురం నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ వ్యవహారాలు, అధికార పార్టీ పేరుతో దందాలపై ఆంధ్రప్రభ లో కథనాలు వెలువడ్డాయి. వాస్తవాలను సమీక్షించుకొని నియోజకవర్గంలో పరిస్థితిని చక్కదిద్దుకోవల్సిన పోయి, జర్నలిస్టులు వార్తలు రాస్తే అంతు చూస్తామని రీతిలో హెచ్చరించే విధంగా వాహనాన్ని ధ్వంసం చేశారు. దీన్ని ప్రజాస్వామ్యవాదులు ఖండించాల్సిన అవసరం ఉంది.

**అక్బర్ ఇల్లు, ద్విచక్రవాహనంపై దాడి**

**పిరికిపంద చర్య**

అనంతపురం జిల్లాలో ఆంధ్రప్రభ బ్యూరోగా విధులు నిర్వహిస్తున్న అక్బర్ ఇంటిపై ఆ తరువాత ద్విచక్రవాహనంపై గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి కాపు కాచి పగలకొట్టడం జరిగింది. వాస్తవాలను రాస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందని అక్బర్ ద్విచక్రవాహనంపై దాడి చేసిన ఆగంతుకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు డి.హుస్సేన్ ,జిల్లా కన్వీనర్ నాగేంద్ర, కో కన్వీనర్ రమేష్,నగర అధ్యక్షులు శివకుమార్ ఒక ప్రకటనలో ఖండించారు. ఈ దాడికి పాల్పడిన వారిని నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని జర్నలిస్టులకు రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను ప్రచురిస్తున్న జర్నలిస్టులకు కనీస రక్షణ లేకుండాపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జర్నలిస్టులకు రక్షణగా తగిన చర్యలు అమలు చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హడక్ కమిటీలను వెంటనే నియమించాలని కోరారు. లేని పక్షంలో జర్నలిస్టులు తమ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.అక్బర్ వాహనం పై దాడి చేసిన దుండగులు రేపు ఆయనపై దాడి చేయరా అని ప్రశ్నించారు. అక్బర్‌కు రక్షణగా పోలీసుల పర్యవేక్షణ ఉండాలని కోరారు.

# ఇది మాజీ ఎమ్మెల్యే కుమారుడి వరుస

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం న్యూస్ టుడే విలేకరి ఎస్ సత్యనారాయణ పై చంద్రబాబు కార్యక్రమాల సమన్వయకర్త రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తనయుడు అభిరామ్ దుర్భాషలాడుతూ చంపేస్తానని బెదిరించారు. డిసెంబర్ 15న సీతానగరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, అభిరామ్ హాజరయ్యారు. దానికి సంబంధించిన వార్తలో తన పేరును ప్రత్యేకంగా కాకుండా కార్యక్రమంలో పాల్గొన్న వారి పేర్లతో కలిపి ప్రచురించడాన్ని సహించలేని అభిరామ్ కంప్యూటర్ పై కంటిబ్యూటర్ పై మండిపడ్డారు. డిసెంబరు 15వ తేదీ తెల్లవారుజామున ఐదున్నర గంటలకు విలేకరికి వాట్సప్ కాల్ చేసి తనకెందుకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ప్రశ్నించారు. తన తండ్రికి క్యాబినెట్ హోదా ఉందని అది కూడా ప్రస్తావిస్తూ ఆయన తనయుడు అభిరామ్ అని రాయాలి కదా అని నిలదీశారు. కుటుంబ సభ్యులకు ప్రోటోకాల్ వర్తించదని విలేకరి బదులివ్వడంతో తీవ్ర ఆగ్రహానికి గురై పరుష పదజాలంతో దుర్భాషలాడారు. మహిళను వేధించావని కేసు పెట్టించి జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. విలేకరి కుటుంబ సభ్యులను ఉద్దేశించి అసభ్యంగా మాట్లాడారు. అంతటితో ఆగకుండా నిన్ను చంపేసి కేసు లేకుండా చేస్తారంటూ తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త కుమారుడు బాధ్యతతో వ్యవహరించడం మాని మీడియాను దుర్భాషలాడేందుకు దిగజారిన వైఖరిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ శ్రీనివాసరావు ఖండించారు. మీడియా పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడం అలవర్చుకోవాలని అభిరామ్‌కు హితవు చెప్పారు. ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తమిళనాడులో జర్నలిస్టుల కుటుంబ సంక్షేమ నిధి

## మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం

జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి తమిళనాడు ప్రభుత్వం కొన్ని చర్యలను చేపట్టింది. ఈ మేరకు తమిళనాడు ప్రభుత్వం 2024 డిసెంబరు 18వ తేదీ ఉత్తర్వులు జారీ చేసింది. 1997 మార్చి 20వ తేదీ నుంచి జర్నలిస్టుల సంక్షేమానికి అమలవుతున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని, గతంలో ఇచ్చిన వలు ఆదేశాలను, సిఫారసులను పరిగణనలోకి తీసుకుని ఈ సంక్షేమ చర్యలను చేపడుతూ ఉత్తర్వులు జారీ చేసింది. జర్నలిస్టుగా పనిచేసిన కాలాన్ని పరిగణనలోకి తీసుకుని సహజ మరణం పొందిన జర్నలిస్టు కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు ఈ పథకం ఉద్దేశించి రూపొందించారు.

జర్నలిస్టుల కుటుంబాలకు అనుమతించబడే సహాయ నిధి నుంచి వారు జర్నలిస్టుగా సేవలు అందించిన కాలాన్ని బట్టి సహాయం పొందవచ్చు.

సేవా కాలం 20 సంవత్సరాలుంటే 5,00,000 రూపాయలు, 15 సంవత్సరాలయితే 3,75,000 రూపాయలు, 10 సంవత్సరాలకు 2,50,000 రూపాయలు, కనీసం 5 సంవత్సరాలుంటే 1,25,000 రూపాయల ఆర్థిక సహాయం ఆ జర్నలిస్టు కుటుంబానికి అందిస్తారు.

సేవలో ఉన్నప్పుడు జర్నలిస్టు సహజ మరణం పొందితే, వారి కుటుంబానికి పబ్లిక్ రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు అందిస్తారు. అందుకు ఆ జర్నలిస్టు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. సంబంధిత జిల్లా ప్రజా సంబంధాల అధికారి ద్వారా దరఖాస్తు సమర్పించాలి.

అవసరమైన సర్టిఫికేట్లు సాక్ష్య పత్రాలు సమర్పించాలి. ప్రజా సంబంధాల డైరెక్టర్ ఆధ్వర్యంలో దరఖాస్తు పరిశీలన జరుగుతుంది. జర్నలిస్టు కుటుంబాలకు అందించాల్సిన సహాయం పైన పెన్షన్ సమీక్ష కమిటీ జాగ్రత్తగా పరిశీలించి, కమిటీ సిఫారసుల ప్రకారం సాయం మంజూరు చేస్తారు. ఈ పథకం కింద ఖర్చు కోసం నిధులను ముఖ్యమంత్రి ప్రజా ఉపశమన నిధి ద్వారా సమకూరుస్తారు.

ఈ పథకం 2024 డిసెంబరు 18వతేదీ నుండి అమల్లోకి వస్తుంది.

ఈ పథకం కింద జర్నలిస్టులు, ఉపసంపాదకులు, ఫోటోగ్రాఫర్లు, పత్రికా సంస్థల్లో పని చేస్తున్న ప్రతినిధులు ఈ ప్రయోజనాన్ని పొందేందుకు వీలుగా రూపొందించారు.

ఈ పథకం కింద అర్హత పొందడానికి కనీసం 5 సంవత్సరాల సేవా కాలం అవసరం. జర్నలిస్టుల పెన్షన్ సమీక్ష కమిటీ సభ్యుల వివరాలు, వారి అభిప్రాయాలు, సిఫారసులను పరిగణనలోకి తీసుకుని జర్నలిస్టుల కుటుంబాలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. ఒకసారి సహాయం పొందిన తర్వాత మరల దరఖాస్తు చేయడం అనుమతించబడదు.

జర్నలిస్ట్ కుటుంబ సహాయ నిధి పెంపు

జర్నలిస్టుల కుటుంబ సహాయ నిధిలో సాయాన్ని పెంచుతూ తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 20 ఏళ్లు పనిచేసి మరణిస్తే రూ.10 లక్షలు. 15 ఏళ్ల సర్వీసు తర్వాత మరణిస్తే రూ.7.5 లక్షల కుటుంబ ఆర్థిక సహాయం. సహజ మరణమైతే 5 ఏళ్ల సర్వీసు తర్వాత వారి కుటుంబానికి రూ.2.5 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు అనుమతిస్తూ తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# వార్తాకథనంపై ఎమ్మెల్యే అసహనం

'ఇది గంగా ధందా' అంటూ డిసెంబర్ 21వ తేదీ సాక్షిలో ప్రచురితమైన కథనంపై గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. తన స్వామి భక్తిని చాటుకునేలా సాక్షిపై అక్కసును వెళ్ళగక్కారు. గూడూరులోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సాక్షి కథనంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పత్రిక రోత పత్రిక అని అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడారు. తమబాస్‌కు ఇసుక అక్రమంగా తరలించుకోవాల్సిన అవసరం లేదని ఇలాంటి వ్యాపారాలు చాలా చిన్నవని ఆయన తలుచుకుంటే ఎన్నో పత్రికలను నడపగల సత్తా ఉందని చెప్పారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా 200 కోట్లు సంపాదించారని ఆరోపణలు చేశారని తనను ఏం చేయగలిగారంటూ పత్రికలో రాయలేని భాషతో విరుచుకుపడ్డారు. గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, సత్యవేడు నాలుగు నియోజకవర్గాల్లో ఆయన అండతోనే ఎమ్మెల్యేగా గెలిచామని అలాంటి వ్యక్తికి ఇలాంటి అవినీతిని అంటగడుతున్న పత్రికపై పరువు నష్టం దాబా వేస్తామని సునీల్ కుమార్ హెచ్చరించారు. ఇకపై ఇలాంటి అసత్య ఆరోపణలకు స్వస్తి పలకాలని లేదంటే తాటతీస్తారని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు

ది జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు డిసెంబరు 18వ తేదీ హైదరాబాద్‌లో జరిగాయి. ఈ ఎన్నికల్లో మూడు ప్యానళ్లుగా అభ్యర్థులు పోటీ చేశారు. కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో నాన్ అలాటిల పానల్ విజయం సాధించింది. సొసైటీలో దాదాపు 1400 మంది సభ్యులు ఉండగా 860 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జర్నలిస్టు కాలనీలోని కార్యాలయంలో డిసెంబరు 18వ తేదీ ఎన్నికలుఎన్నికల నిర్వహించారు. ఓట్ల లెక్కింపులో నాన్ అలాటీల పానల్ నుంచి బరిలోకి దిగిన బ్రహ్మాండభేరి గోపరాజు 524, రవీంద్రబాబు 48, కమలాకర ఆచార్య 348, మహేష్ గౌడ్ 313, మహిళా విభాగంలో డాక్టర్ చల్లా భాగ్యలక్ష్మి 540, రిజర్వేషన్ విభాగంలో లక్ష్మీనారాయణ 397 కోట్లు సాధించారు. వీరితోపాటు వెంకటాచారి, ఎమ్మెస్ హాష్మీ 316, మహిళా విభాగంలో స్వేచ్ఛకు 335 ఓట్లు లభించి డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సహకార శాఖ డిప్యూటీ రిజిస్టర్ రాజేందర్రెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారు. అనంతరం హౌసింగ్ సొసైటీ పాలకమండలి ఎన్నిక జరిగింది.

కమిటీ ఎన్నిక ది జర్నలిస్ట్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ సొసైటీ అధ్యక్షునిగా బ్రహ్మాండభేరి గోపరాజును ఎన్నుకున్నారు. మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్ పోస్టులకు గాను నాన్ అలాటీల పానల్ నుంచి ఎనిమిది మంది పోటీ చేయగా ఆరుగురు అభ్యర్థులు డైరెక్టర్లుగా విజయం సాధించారు. మేనేజింగ్ కమిటీ సమావేశంలో అధ్యక్షునిగా బ్రహ్మాండభేరి గోపరాజు, కార్యదర్శిగా ఎం రవీంద్రబాబు, కోశాధికారిగా భీమగాని మహేశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షునిగా ఎం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా సి హెచ్ భాగ్యలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సొసైటీ నూతన అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు మాట్లాడుతూ నాన్ ఎలాంటి సభ్యులకు ఇండ్ల స్థలాలు ఇప్పించడమే తమ మొదటి లక్ష్యం అని పేర్కొన్నారు. సొసైటీలోని అలాంటి సభ్యులను కూడా కలుపుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. సొసైటీ పరిధిలోని కాలనీల అభివృద్ధికి మౌలిక సదు పాయల కల్పనకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఎన్నికైన సభ్యులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేందర్రెడ్డి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు డి కమలాచార్య తదితరులు పాల్గొన్నారు.

## రాసుకో ఏం గీక్కుంటావో గీక్కో

ఇసుక దోపిడీపై ప్రశ్నించిన విలేకరిపై టిడిపి ఎమ్మెల్యే బుచ్చయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవడు చెప్పాడు ఇసుక దోపిడీ చేస్తున్నవారు నీకు నా అనుచరులని రెవెన్యూ, మైనింగ్, కలెక్టర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్లు ఉన్నాయి. నోటికి వచ్చినట్లు రాస్తే ఊరుకునేది లేదు. రాసుకో ఏం గీక్కుంటావో గీక్కో అని సీనియర్ నేత రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉగ్రంగా వ్యక్తం చేసిన అభిప్రాయం ఇది. విద్యుత్ చార్జీల పెంపు అంశంపై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిసెంబరు 28వ తేదీ తన కార్యాలయంలో విలేకరుల సమావేశం పెట్టి మీడియా ప్రతినిధులను ఆహ్వానించారు. ఓ విలేఖరి గోదావరి బ్రిడ్జికి సమీపంలో మీ అనుచరుడు అక్రమంగా ఇసుక దోపిడీ వేస్తున్నాడని చెబుతున్నారు, వాళ్లను మీరు కంట్రోల్ చేయలేరా అని ప్రశ్నించారు. దీంతో బుచ్చయ్య పై విధంగా విరుచుకుపడ్డారు. అంతేకాకుండా షట్ అప్ అయితే ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు అని కోపంతో ఊగిపోయారు.

## నిమ్స్‌లో మీడియా పాయింట్ ఏర్పాటు

హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్‌లో మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో న్యూస్ కవరేజ్ కోసం వచ్చే మీడియా ప్రతినిధులకు సమాచారం అందించేందుకు వీలుగా ఈ మీడియా పాయింట్ ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ మెడికల్ సూపర్ అసిస్టెంట్ డాక్టర్ రాకేష్ సరిమేటి, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చరణ్ రాజ్ మేడే, సెక్యూరిటీ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ విషయాన్ని తెలియజేశారు. మీడియా పాయింట్‌ను హాస్పిటల్ సమాచార కేంద్రం దగ్గర ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మెడికల్ అసిస్టెంట్ మెడికల్ సూపర్నెంట్ ఆసుపత్రి పిఆర్ఓ సత్యగౌడ్ పర్యవేక్షిస్తారు. వీరు ముఖ్యంగా హాస్పిటల్లో జరిగే ముఖ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు తెలియజేయడం, రోజువారి జరిగే కార్యక్రమాల వివరాలు తెలియజేయడం, ముఖ్యమైన శస్త్ర చికిత్సలు చేస్తే వాటి సమాచార నివేదికను అందిస్తారు. మీడియా సమావేశాలను నిర్వహించటం, మీడియా ప్రతినిధులకు సౌకర్యాలు కల్పిస్తారు. మీడియా పాయింట్ నిర్వహణ బాధ్యత చూడడంతో పాటు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సమాచారం అందించేందుకు అందుబాటులో ఉంటారు.




**కర్నూలులో జరిగిన జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

---

German city Dresden reduced to rubble after bombing by Allied planes on 13 and 14 Feb 1945. 25 K people died. Few Allied actions during World War II are controversial or debated like the firebombing of Dresden. Bombing began on 13.2.1945 and lasted for 2 days. 1,200 Allied aircraft dropped 4,000 tons of high explosive and incendiary devices. Allied planners justified the bombing. Claimed Dresden was important rail transport and communications hub for the German war. But it was a cultural centre with no military significance. Bombing campaign was unnecessary. Germany was about to be defeated. War would end a few months later. Winston Churchill was responsible for ordering bombardment. The action was to contain Joseph Stalin of the Soviet Union. Debate continued whether Dresden bombing was a war crime.



---



Hitler on 10.2.1933 spoke first time as Chancellor, addressed people as German National Comrades but argued against Marxism. Hitler used words like Volk (nation), Erde (earth) to win and unify Germans. Mentioned building industry, battling Marxism and returning Germany to Germans. Indicated to break Versatiles' Treaty and invade other European nations. Blamed former rulers and opponents. Promised one realisation, one conviction, new community, Germany's triumph, eternal laws, values and will power of flesh, blood and soil, decency in rule and public life, glorious Reich (parliament). Explained goal of struggle, scolded class theories. Insisted education to implant belief in God and Volk in children and youth. Said peasants and workers are nation pillars, democracy is rotten. Said his decisions were most precious.

---

Sue Coe is an English political artist, illustrator, social and animals' activist, antiwar, anticapitalist, antifascist. Sue Coe was born on 21.2.1951 to a working class family in Tamworth town, Staffordshire county, England. Later her family moved to Hersham village of Greater London. There living near a slaughter house she became passionate to stop cruelty to animals. She moved to New York City between 1972 and 2001. Became influential cultural figure in the US. Coe is a graphic artist and visual essayist. In her social protest art she depicted the rights struggles of women, children, queers, animals, refugees, horrors of factory, zoos, prisons and political dissidents. Her prints, drawings and paintings are found in major art museums. Her works and awards are auctioned to raise funds for progressive causes.




**Indian Constitution became effective from 26.1.1950. Dr. Rajendra Prasad Srivastava was elected India's 1st Prez.**




India was declared sovereign, democratic republic on 26.1.1950. Secularism and socialism are added later. Constitution was negated by the rightists as they wanted Manusmriti and the leftists as the constituent assembly was not elected by the people and that feudal and ruling nature is continued. Earlier rulers dented the constitution. Current rulers best used its lacunae to their benefits. Sovereignty is sold. Democracy is damaged. It is not a republic as the defectively elected representatives are purchased. Secularism is murdered. Socialism is never tried. Leftists now want to protect the constitution. Theme of 2025 is ironically Golden India: Heritage and development.

**Genl Ludendorff wrote, "The accursed Hitler will throw Reich and Germany into inconceivable misery".**



**In World War I General Erich Ludendorff and his superior Paul von Hindenburg controlled German war efforts. He won battles of Liege and Tannenberg. Before German defeat Ludendorff resigned in October 1918 a month before the country capitulated. Though he was a nationalist leader and participated in the Beer Hall Putsch Ludendorff despised Hitler after he seized power. President Paul von Hindenburg appointed Hitler as Chancellor on 30.1.1933. Same day Ludendorff wrote a letter to Hindenburg saying, "I solemnly prophesy that this accursed man will cast our Reich into the abyss and bring our nation to inconceivable misery. Future generations will damn you in your grave for what you have done."**



**Astrid Lindgren Swedish children book author, children's rights and animal welfare campaigner died on 28.1.2002.**


Astrid Lindgren wrote 30 children's books, which are translated into 100 languages. As teen ager Lindgren worked at a local newspaper. In Stockholm worked as a journalist and secretary. In 1976 she wrote a satirical story criticising the Swedish Govt's high tax policies. With this Social Democrats lost power after 44 years. She campaigned for children's rights and animal welfare. Led to the world's first law against corporal punishment of children in 1979 and a new animal welfare law, Lex Lindgren in 1988. She received numerous awards. By 2010, 16.7 crore copies of her books were sold. In 2017 she was the world's 18th most translated author. Born in Vimmerby, Sweden. Died on 28.1.2002 at 94.

**Robert Michels' Iron Law of Oligarchy says power tends to concentrate in a few in political party, labour union etc.**



As per the Iron Law of Oligarchy theorised by Robert Michels, over time democratic, egalitarian organisations and society tend to be centralised in the hands of a few individuals. In India the power is centred in PM, Modi, Adani and Ambani. In America the power is concentrated in Prez Trump, X's Elon Musk, Meta's Mark Zuckerberg, Amazon's Jeff Bezos, Apple's Tim Cook and Google chief Sundar Pichai. Greek philosopher Aristotle said that in tyranny, Oligarchy and democracy if constitutions get corrupt the leadership acts for its own self. Leaders neglect the needs and desires of common people. Democracy gets decreased. Citizens need to be vigilant in protecting their rights and freedoms.

## ప్రముఖ జర్నలిస్టు ప్రీతీష్ నంది మృతి



సీనియర్ పాత్రికేయుడు, కవి, చిత్రకారుడు, బాలీవుడ్ నిర్మాత మాజీ ఎంపీ ప్రీతీష్‌నంది (73) మృతి చెందారు. ఆయన దక్షిణ ముంబైలోని తన ఇంటిలో గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ప్రీతీష్‌నంది కమ్యూనికేషన్ సంస్థను స్థాపించినా ఆంఖే లాంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించారు. బీహార్ లోని భాగల్పూర్‌లో జన్మించి పాత్రికేయవృత్తితో పాటు టీవీ మాధ్యమంలో తనదైన ముద్రవేశారు. పలు పుస్తకాలను రచించారు. వివిధ భాషల్లోని కవిత్వాన్ని అనువదించారు. 1998 నుంచి 2004 వరకు శివసేన తరపున రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. సాహిత్యరంగంలో చేసిన సేవలతో ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



## ప్రముఖ జర్నలిస్టు గోశాల ప్రసాద్ మృతి

ప్రముఖ జర్నలిస్టు, రాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ జనవరి 15వ తేదీ కాకినాడలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ఇంటినుంచి బయటకు వస్తుండగా ఆయన తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య కుమారుడు ఉన్నారు. ఆయన పూర్తి పేరు గోశాల వెంకట సోమేశ్వర దైవప్రసాద్. 1961 ఆగస్టు 25న అంబేద్కర్ కోనసీమ జిల్లా మేదునూరు గ్రామంలో జన్మించిన ప్రసాద్ ఆయన తండ్రి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలు తిరగడంతో కాకినాడ, విజయనగరంలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1984లో విజయనగరంలో ఆంధ్రప్రభ కరస్పాండెంట్‌గా జర్నలిజంలో ప్రవేశించిన ప్రసాద్ విశాఖపట్నంలో బ్యూరో చీఫ్‌గా, హైదరాబాదులో బిజినెస్ డెస్క్ ఇన్చార్జిగా ఆంధ్రప్రభకు సేవలు అందించారు. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోని ఆరాధన పత్రికకు సంపాదకులుగా బాధ్యతలు స్వీకరించి పనిచేస్తున్నారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## తెలంగాణ టుడే జర్నలిస్ట్ అనిల్ కన్నుమూత



తెలంగాణ టుడేలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న అనిల్ కుమార్ (55) గుండెపోటుతో మరణించారు. ఆయన 2022 నుంచి తెలంగాణ టుడే పత్రికలో పని చేస్తున్నారు. 30 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో ఉన్న ఆయన 1994లో న్యూస్‌లైన్ రిపోర్టర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్, డైలీ హిందీ మిలాప్ టివిఎన్‌టిఈ స్వతంత్ర వార్త పత్రికల్లో పని చేశారు. కుటుంబంతో కలిసి కర్ణాటక విహారయాత్రకు వెళ్లారు. మురుదేశ్వర ఆలయంలో ఉండగా గుండెపోటు వచ్చింది. దవఖానకు తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. యాత్రలకు వెళ్ళి అనిల్ మృతి చెందడం ఆయనతో పాటు పనిచేస్తున్న తోటి జర్నలిస్టు మిత్రులందరి మనసులను కలచివేసింది. ఆయన మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



# విలేకరి హత్య కేసులో రంగంలోకి సిఐడి

ఐదేళ్ల క్రితం జరిగిన కాకినాడ జిల్లా తొండంగి మండలం ఆంధ్రజ్యోతి విలేకరి కాతా సత్యనారాయణ హత్య కేసు దర్యాప్తు కోసం సిఐడి బృందం రంగంలోకి దిగింది. మృతుని కుటుంబం, స్నేహితులు, వివిధ వర్గాల వాంగ్మూలాలను రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయ సిఐడి అధికారులు సేకరిస్తున్నారు. తుని మండలం ఎస్ అన్నవరంలోని నివాసానికి ద్విచక్ర వాహనంపై విలేకరి వెళుతుండగా 2019 అక్టోబర్ 15న కొందరు వ్యక్తులు కత్తులతో నరికి చెప్పారు. హత్యకు అప్పటి వైకాపా ఎమ్మెల్యే తాడిచెట్టి రాజా కారణమంటూ కుటుంబీకులు ఫిర్యాదు చేశారు. తుని గ్రామీణ పోలీస్ స్టేషన్లో 304 ఐపిసి కింద కేసు నమోదు చేశారు. రాజా ప్రోద్బలంతో గాబు రాజబాబు, మురాళ్ళ శెట్టి నాగ వెంకటరమణ, మాకినీడి బుజ్జి, పెద్దిరెడ్డి, సురేష్‌బాబు, గణేష్ హత్య చేశారని ఫిర్యాదుదారు అనుమానిస్తున్నట్లు ఎఫ్ఐఆర్లో పేర్కొన్నారు. 2023లో చార్జిషీట్‌లో దాడిశెట్టి పేరు తప్పించి పోలీసులు కేసు నీరుగార్చారని బాధితులు ఆరోపించారు. సత్యనారాయణ సోదరులు న్యాయవాది కాతా గోపాలకృష్ణ హైకోర్టును ఆశ్రయించడంతోపాటు రాజాపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదులు చేశారు. హత్య కేసు సిబిసిఐడికి అప్పగించాలని కూటమి ప్రభుత్వానికి విన్నవించారు .ప్రభుత్వం గతయేడాది నవంబర్ 13న కేసు సిఐడికి అప్పగించింది. తుని గ్రామీణ పోలీస్ స్టేషన్ నుంచి వివరాలు సేకరించిన సిఐడి తాజాగా దర్యాప్తు ప్రారంభించింది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా దాఖలు చేసిన ముందస్తు బయలు పిటిషన్ గతేదాది నవంబర్ ఐదున హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైకాపా నాయకుడు దాడిశెట్టి రాజా అనుచర వర్గం పైన సిఐడి బృందం నిఘా వేసినట్లు సమాచారం. ఆయన ముఖ్య అనుచరుని తాజాగా ప్రశ్నించారు. నాడు వైకాపాలో ఉండి ఆ తర్వాత వివిధ పార్టీల్లోకి మారిన నాయకుల నుంచి వివరాలు సేకరిస్తుంది. హత్య కేసును పోలీసులు నీరుగార్చే ప్రయత్నాలు చేశారన్న ఆరోపణలతో పాటు అప్పటి కాల్ డేటా సీసీ కెమెరా ఫుటేజీ, ఇతర సాంకేతిక అంశాల పైన దృష్టి పెట్టినట్లు సమాచారం.

# మూగబోయిన రిపోర్టర్ గొంతుకు ఏఐ స్వరం

నలభైఏళ్లకు పైగా పాత్రికేయ అనుభవం ఉంది. తన గొంతుతో ఇజ్రాయిల్ చరిత్రలో కొన్ని ముఖ్యమైన ఘట్టాలను ప్రజలకు చేరవేశారు. ఆత్మాహుతి బాంబు దాడుల నుంచి గాజా నేపథ్యంలో జరిగిన యుద్ధ వార్తలను ప్రత్యక్షంగా అందించారు. కానీ అనారోగ్యం కారణంగా మంచాన పడ్డారు. నెమ్మదిగా మాట్లాడే శక్తిని సైతం కోల్పోయారు. తాను ఎన్నో సంవత్సరాలుగా పనిచేసిన సంస్థకు సెలవు కూడా చెప్పేశారు. దీంతో అంతా ఆయన పని అయిపోయిందనుకున్నారు. కానీ సంస్థ యజమాన్యం అంతటితో ఆగిపోలేదు. ఎన్నో సంవత్సరాలుగా వింటున్న ఆయన గొంతును తర్వాతి తరానికి కూడా వినిపించాలనుకుంది. కృత్రిమ మేథ సాయంతో అచ్చం ఆయన లాంటి స్వరాన్ని తీసుకొచ్చింది. మూగబోయిన ఆయన నోటికి ఏ ఐ స్వరాన్ని అందించి స్టూడియో నుంచి వార్తలు అందిస్తోంది. ఆయనే ఇజ్రాయిల్ ప్రఖ్యాత టీవీ జర్నలిస్టు మోషేనప్పం. 71 సంవత్సరాల ఆయన నుస్సే పేరుతో సుపరిచితుడు. గత ఏడాది నుంచి తనకు వచ్చిన వ్యాధితో ఆయన తన వృత్తికి దూరమయ్యారు.

## ఆంధ్రప్రభ విలేకరి మృతి



పులివెందుల పట్టణ ఆంధ్రప్రభ విలేకరిగా పనిచేస్తున్న వెంకటరమణ జనవరి 7వ తేదీ ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. ఆయన ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. వెంకటరమణ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వెంకటరమణ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రమోహన్ రాజు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# డెస్క్ జర్నలిస్టు ప్రభాకర్ రావు మృతి



సాక్షి సీనియర్ సబ్ఎడిటర్‌గా పనిచేస్తున్న జ్యోతుల ప్రభాకర్ రావు జనవరి 6వ తేదీ మృతి చెందారు. రాజమహేంద్రవరంలోని జెఎన్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆయన బొలినేని ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. తల వెనుక బలమైన గాయాలు కావడం తల లోపల రక్తం అధికంగా స్రవించడంతో ఆయన కోమాలోకి వెళ్లిపోయారు. ఐసీయూలో వైద్య చికిత్సలు నిర్వహించినా పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా ప్రభాకర్ రావు సేవలందించారు. కాకినాడలో తొలుత స్థానిక పత్రిక సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో రిపోర్టరుగా ప్రభాకర్‌రావు వృత్తి జీవితం ఆరంభించారు. విజయవాడలో ఆంధ్రజ్యోతి రాజమహేంద్రవరంలో వార్తలో పనిచేశారు. సాక్షి ప్రారంభం నుంచి రాజమహేంద్రవరం యూనిట్‌లో ఆయన పనిచేశారు. ఆయన మొక్కల ప్రేమికుడు. తీరికవేళల్లో మినీ నర్సరీ నడుపుతూ అందరితో సరదాగా స్నేహపూర్వకంగా ఆత్మీయంగా మెలిగేవాడు. ప్రస్తుతం ఆ నర్సిని ఆయన కుమారుడు నిర్వహిస్తున్నాడు. ఆయన మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ కన్వీనర్ శ్రీనివాసరావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# సీనియర్ విశ్రాంత జర్నలిస్టు మృతి

అనంతపురం జిల్లాలో దాదాపు 30 ఏళ్ల పాటు మీడియా రంగంలో సేవలు అందించిన సీనియర్ విశ్రాంత జర్నలిస్టు నందినేని దేవప్రసాద్ (68) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన 1983లో తెలుగు విద్యార్థి విభాగంలో



కీలకంగా వ్యవహరించారు. విలేకరిగా దాదాపు 20 ఏళ్లు పనిచేశారు. బంధువులు ఎవరూ లేకపోవడంతో కొంతకాలం ప్రెస్‌క్లబ్‌లోనే నివాసం ఉన్నారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జనవరి 6వ తేదీ సాయంత్రం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతదేహాన్ని అనంతపురం వైద్య కళాశాలకు అప్పగించారు. దేవప్రసాద్ మృతి పట్ల పలువురు రాజకీయపార్టీల నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షఫీవుల్లా, ఆర్ రామాంజనేయులు ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు.



# ఈనాడు రవి ఆకస్మిక మృతి

నంద్యాలలో సుదీర్ఘకాలంగా ఈనాడు దినపత్రికకు విలేకరిగా పనిచేస్తున్న రవి ఆకస్మికంగా చనిపోయారు. నంద్యాలకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఎన్ఆర్పి ఆనంద్ అలియాస్ ఈనాడు రవి జనవరి 6వ తేదీ ఆకస్మికంగా మృతి చెందారు. ఈనాడు పత్రికలో ఎన్నో ఏళ్లు పాత్రికేయుడుగా రవి సేవలు అందించారు. ఆయన తన వృత్తి జీవితాన్ని పాణ్యంలో విలేకరిగా ఆరంభించారు. అనంతరకాలంలో నంద్యాల ఈనాడు విలేకరి బాధ్యతలు స్వీకరించారు. ఈ నియోజకవర్గంలోనే కాక నంద్యాల జిల్లాలోని నాయకులందరితో కలిసిమెలిసి ఉండేవాడు. రవి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని ప్రకటించారు.

# మీడియా స్వేచ్ఛ అణచివేత తగదు

మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా కర్నూలు పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధిస్తున్నారని మీడియాలో వచ్చిన కథనాలపై విచారణ లేకుండానే నోటీసులు ఇస్తున్నారని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ కే. నాగేంద్ర, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్‌కు తెలిపారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా జనవరి ఐదవ తేదీ విచ్చేసిన విజయానంద్‌ను ఏపీడబ్ల్యూజెఎఫ్ నాయకులు కలిసి పలు సమస్యలతో కూడిన పత్రాన్ని అందజేశారు. మీడియాలో వచ్చిన కథనాలపై ఏమైనా అభ్యంతరాలుంటే సవరణ కోరవచ్చు లేదా వివరణ ఇవ్వవచ్చు. ఆ పత్రిక యాజమాన్యం అందుకు నిరాకరిస్తే పరువునష్టం కేసు పేట్టేందుకు వీలుంటుంది. కాని అందుకు భిన్నంగా మీడియాను భయభ్రాంతులకు గురి చేసే విధంగా కర్నూలు జిల్లాలో పోలీసులు వ్యవహరిస్తున్నారని జరిగిన సంఘటనలను బట్టి తెలుస్తున్నదని ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రచురితమైన వార్తల ఆధారాలు తెలియజేయాలని కోరడమే కాక కేసులు బనాయిస్తున్నారని వివరించారు. ఇది పూర్తిగా పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించటమే అన్నారు. డిసెంబరులో ఆదోని, కర్నూలు, పత్తికొండలలో పనిచేస్తున్న వివిధ పత్రికల జర్నలిస్టులు రాసిన వార్తలకు నోటీసులు ఇచ్చారన్నారు. ఆదోనిలో వన్ టౌన్ పోలీసులు మామూళ్ళు వసూలు చేస్తున్నారని ప్రజాశక్తి దినపత్రికలో రాసిన వార్తపై ఆ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ వినయ్ కుమార్‌కు ఆదోని వన్ టౌన్, ఆదోని రూరల్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. కర్నూలు నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో నవంబర్ 11న బోరుగడ్డ అనిల్‌కు మళ్ళీ రాచమర్యాదలు శీర్షికతో రాసినందుకు వార్త దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ రవి ప్రకాష్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆలూరులో టీవీ9, పత్తికొండలో ఆంధ్రప్రభ ఆంధ్రావాయిస్, విశాలాంధ్ర జర్నలిస్టులకు నోటీసులు ఇచ్చారన్నారు. నేడు పోలీసులే కిడ్నాపర్ల అవతారం ఎత్తి అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో రాసిన వార్తకు పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు ఈ కేసులు నమోదు చేయడం అనేది బెదిరింపులకు గురిచేయడం తప్ప ఇంకోటి కాదన్నారు. ఇలాంటి చర్యలకు పోలీసు అధికారులు పాల్పడటం బాధాకరమన్నారు. రాసిన వార్తలపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం మానేసి పత్రికల గొంతు నొక్కడం సమంజసం కాదన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం పోలీసులు హామీ ఇచ్చేలా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే ఇలాంటి చర్యలు పోలీసులు విరమించుకునేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్‌ను కోరుతూ ఆ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ అంశంపై తగిన చర్యలు తీసుకొని జర్నలిస్టుల విధులకు ఆటంకం కలిగించకుండా చూడాలని ఫెడరేషన్ కర్నూలు జిల్లా నాయకులు ఆయనకు విజ్ఞప్తి చేశారు.

### చీఫ్ సెక్రటరీ విజయానంద్‌కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి

# పత్రికా విలేకరి పై దాడి

కడప జిల్లాలో పత్రిక విలేకరిపై కొందరు వ్యక్తులు జనవరి 2వ తేదీ ఉదయం మండల కేంద్రమైన తొండూరులో దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో విలేఖరి భాస్కర్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలం నుంచి ఆయన తప్పించుకొని తొండూరు పోలీస్ స్టేషనుకు వెళ్లడంతో దాడికి పాల్పడిన వారు అక్కడ నుంచి పరారయ్యారు. అనంతరం దాడికి సంబంధించిన వివరాలు ఎస్.ఐకి వివరించడంతో విలేకరి మీద దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. తదనంతరం గాయపడిన విలేకరి భాస్కర్ రెడ్డిని 148 అంబులెన్స్ ద్వారా పులివెందుల ప్రభుత్వ వైద్యశాలకు పంపడం జరిగింది. పూర్తి వివరాలు సేకరించి సమాచారం అందిస్తామని ఎస్.ఐ. పెద్ద ఓబన్న వెల్లడించారు. భాస్కర్‌రెడ్డిపై జరిగిన దాడిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు చంద్రమోహనరాజు ఖండించారు. దాడికి పాల్పడిన దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు.

## ఎస్పీకి జర్నలిస్టుల ఫిర్యాదు

సూర్య పత్రికలో ప్రచురితమైన వార్త పత్రిక పైన ఆ పత్రిక ప్రతినిధి ప్రతినిధికి పాకాలకు చెందిన వార్డు మెంబర్ రావిళ్ళ మోహన్ నాయుడు ఫోన్ చేసి ఎవడ్రా న్యూస్ రాసింది నువ్వు జర్నలిస్ట్ అయితే నాకేంటి నిన్ను నీ బ్యూరో అంతం చూస్తాం, రికార్డ్ చేసుకో కేసు పెట్టుకో భయపడేది లేదు అంటూ బెదిరించి వార్నింగ్ ఇచ్చి నోటికి వచ్చినట్టు తిట్టడం జరిగింది. జరిగిన సంఘటనపై డిసెంబరు 26వ తేదీ తిరుపతిలోని జర్నలిస్టులు ఎస్పీకి ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.



**కర్నూలు జిల్లాలో జర్నలిస్టులపై పోలీసులు కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టిన జర్నలిస్టులు అనంతరం జిల్లా డిఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం**

---

# మహిళా జర్నలిస్ట్‌పై పోస్టు కేసులో నటునికి జైలుశిక్ష ధృవీకరణ

తమిళనాడులో మహిళా జర్నలిస్టుపై అవమానకరమైన పోస్ట్ పెట్టిన సినీ నటునికి ట్రయల్ కోర్టు విధించిన జైలుశిక్ష సమంజసమేనని హైకోర్టు ధృవీకరించింది. నటుడు ఎస్ వి శేఖర్‌కు జైలు శిక్షను సమర్ధించిన హైకోర్టు మహిళా జర్నలిస్టులపై అవమానకర పోస్టులు కేసు పోస్టుల కేసు 2018లో నటులు ఎస్.వి.శేఖర్‌కు ట్రయల్ కోర్టు విధించిన ఒక నెల జైలుశిక్షను మద్రాసు హైకోర్టు జనవరి రెండవ తేదీ సమర్థిస్తూ తీర్పునిచ్చింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు గత ఏడాది ఫిబ్రవరిలో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ శేఖర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ వేలమురుగన్ కొట్టివేశారు. అయితే సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్లేందుకు వీలుగా శేఖర్‌కు జైలు శిక్షను 90 రోజులపాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా జర్నలిస్టులకు వ్యతిరేకంగా అవమానకరమైన పోస్టులు షేర్ చేసినట్లు దోషి శేఖర్ స్వయంగా అంగీకరించిన తర్వాత వేరే విచారణ అవసరం లేదని జస్టిస్ వేలుమురుగన్ వ్యాఖ్యానించారు. తాను షేర్ చేసిన సందేశాన్ని వేరే ఎవరో రాశారని సరిగ్గా చదవకుండా అనుకోకుండా షేర్ చేశారని పిటిషనర్ చెప్పడాన్ని జడ్జి తప్పు పట్టారు. విజ్ఞానవంతులు, భారీ సంఖ్యలో అభిమానులను కలిగి రాష్ట్రంలో ప్రముఖ వ్యక్తి కూడా ఫేస్‌బుక్ పోస్టును జాగ్రత్తగా చదవకుండా షేర్ చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఫేస్‌బుక్‌లో మీకు నచ్చిన అంశాన్ని షేర్ చేస్తారా అని ప్రశ్నించారు. షేర్ చేసిన పోస్ట్‌లో ఉన్న కంటెంట్ చాలా జుగుప్సాకరంగా ఉందని, తమిళనాడు రాష్ట్రంలో ఉన్న మొత్తం మీడియాను అవమానించే విధంగా ఉందని జడ్జి పేర్కొన్నారు. 2018 ఏప్రిల్ 19న శేఖర్ చేసిన పోస్టులకు వ్యతిరేకంగా ఈ కేసు నమోదు అయింది.

## జర్నలిస్టు భాస్కర్ మృతి



విశాఖపట్నానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బలిజేపల్లి భాస్కరరావు ఆకస్మికంగా మరణించారు. భాస్కరరావు డిసెంబరు 18వ తేదీ చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలియజేశారు. భాస్కరరావు మృతి పట్ల ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శీనుబాబు, విశాఖపట్నం ఎపిడబ్ల్యుజెఎఫ్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పి.నారాయణ్, జి.శ్రీనివాసరావులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# జర్నలిస్టులకు రాజీవ్ స్వగృహ ఇళ్ళు

హైదరాబాద్ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు గృహవసతి కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ద్వారా ఒక సదుపాయం కల్పించనున్నది. ప్రభుత్వం నిర్ణయించిన కనీసధరకు కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చే జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చుని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని నాలుగు ప్రాంతాల్లో ఇప్పటికే రాజీవ్ స్వగృహ సంస్థ నిర్మాణాలను చేపట్టిందని, అందులో కొన్నిచోట్ల సంపూర్ణంగా నిర్మాణ పనులు పూర్తయితే, మరికొన్ని చోట్ల పాక్షికంగా పూర్తయ్యాయని తెలియజేసింది. నిర్మాణం పూర్తికాని చోట్ల జర్నలిస్టులు తీసుకునేందుకు ముందుకువస్తే వాటిని కూడా త్వరితగతిన పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

జర్నలిస్టులకు రాజీవ్ స్వగృహ ఇల్లు బహిరంగబలం ద్వారా విక్రయం జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బండ్లగూడ, పోచారం, గాజులరామారం, జవహర్ నగర్‌లలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నిర్మించిన ప్లాట్లను ఓపెన్ ఆప్షన్ ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించిన కనీస

**తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదన**

ధరకు కొనుగోలు చేసుకోవడానికి ఆసక్తిగల జర్నలిస్టులు తమ పేర్లను ఇస్తే వారికి నాలుగు ప్రాంతాలలోని ప్లాట్లను చూపిస్తామని అధికారులు తెలియజేశారు. ఇందుకోసం జర్నలిస్టులు తమ పేర్లను వాట్సాప్ ద్వారా నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు స్వగృహ కార్పొరేషన్ సంప్రదించాలని పౌర సంబంధాల శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణంగా పూర్తి చేసిన ప్లాట్లు ఉన్న బండ్లగూడలో చదరపు అడుగు 3 వేల రూపాయలు పోచారంలో 2500, పాక్షికంగా పూర్తిచేసిన ఇండ్లు బండ్లగూడలో 2750, పోచారంలో 2500 రూపాయలు, పనులు పూర్తిగా కాని పోచారంలో చదరపు అడుగు 1650 రూపాయలు, గాజులరామారంలో 1995, రూపాయలు జవహర్ నగర్ లో 1550 రూపాయలు, పాక్షికంగా పూర్తయిన పోచారంలో 1350 రూపాయలు చదరపు అడుగు కనీస ధరగా నిర్ణయించినట్లు సమాచార శాఖ ఇచ్చిన ప్రకటనలో పేర్కొన్నారు.

# మానికొండ స్ఫూర్తితో జర్నలిజం విలువల్ని పునః స్థాపిద్దాం

**కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

మానికొండ చలపతిరావు స్ఫూర్తితో జర్నలిజంలో విలువల్ని పునః స్థాపిద్దామని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. కర్నూలులో జనవరి 12వ తేదీ నగరం లోని లలిత కళాసమితి లో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో రచయిత సీనియర్ జర్నలిస్టు ఆకుల అమరయ్య రాసిన 'భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు' పుస్తకావిష్కరణ సభ జరిగింది. సభాధ్యక్షులు ది ఫెడరల్ ఆంగ్ల పత్రిక సంపాదకులు జింకా నాగరాజు మాట్లాడుతూ భారతీయ జర్నలిజంలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చరిత్ర మానికొండదని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ దేశనిర్మాణంలో ఆయన పాత్ర ప్రత్యేకమైనదన్నారు. జర్నలిజంలో సరికొత్త పాఠం ఆయన చరిత్ర అన్నారు. పుస్తకాన్ని గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన సోమిశెట్టి మాట్లాడుతూ సమాజనిర్మాణంలో జర్నలిస్టుల కృషి గొప్పదని జర్నలిస్టులు లేని రాజకీయాలను ఊహించలేమన్నారు. కల్కూరా మాట్లాడుతూ నాటి జర్నలిజం గొప్ప సమాజాన్ని నిర్మించిందన్నారు. ఆనాటి తరం భారతీయ పత్రికారంగానికి విశేష కృషి చేశారన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ ఈ పుస్తకం గొప్ప కృషికి  నిదర్శనమని, ఇది జర్నలిజానికి దిక్సూచి లాంటిదన్నారు. నైతికతకు, మానవతకు మారుపేరైన మానికొండ జీవితం ప్రతి జర్నలిస్టు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పరిశోధనాగ్రంథంగా ఈ పుస్తకం సాగిందని ఇది రచయిత రాసిన తీరు శిల్పం ఆకుట్టుకుందని, లోతైన విషయాలు చెప్పడం జరిగిందన్నారు.  సీనియర్ జర్నలిస్టు బి గోరంట్లప్ప మాట్లాడుతూ నేటితరం గుర్తించుకోవాల్సిన ధృవతార మానికొండ అన్నారు. సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు మానికొండ పుస్తకంలో జర్నలిజం లోని కొత్తకోణం తెలిసిందన్నారు. రచయిత ఆకుల అమరయ్య మాట్లాడుతూ వృత్తి పరమైన జీవితంలో ఎన్నో అవకాశాలొచ్చినా వదులుకున్నారన్నారు. పద్మభూషణ్ ఇస్తామన్నా వొద్దన్న మహనీయుడు మానికొండ అన్నారు. ఆయన పేరుపై ప్రభుత్వం అవార్డు ప్రవేశపెట్టాలని, లేదంటే అమరావతి లో ఒక భవనం నిర్మించాలన్నారు. సభలో మహమ్మద్ మియా పాటలు అలరించాయి. ఈ ఆవిష్కరణ లో కవులు ఇనాయతుల్లా,  విజయులు , అజీజ్, ఆధ్య మెడికల్ అధినేత ఏవీ రెడ్డి, పి పి యస్ ఎస్ నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఇల్లు కూల్చివేత అక్రమం!




## కలెక్టరు, అధికారులపై క్రిమినల్ కేసు

ఉత్తరప్రదేశ్‌లో ఒక జర్నలిస్టు ఇల్లు కూల్చివేతలో బుల్డోజర్ న్యాయం చెల్లదని నవంబరులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఉత్తరప్రదేశ్ లోని యోగి సర్కార్ అనుసరిస్తున్న బుల్డోజర్ న్యాయం ఇప్పుడు అక్కడి అధికారుల మెడకు చుట్టుకుంది. ఓ జర్నలిస్ట్ ఇంటిని అక్రమంగా కూల్ చేశారన్న కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఐఏఎస్ అధికారి, జిల్లా పోలీసులు, ఇంజనీర్లు సహా మొత్తం 26 మంది అధికారులపై క్రిమినల్ కేసు నమోదయింది. నేరపూరిత కుట్ర, నకిలీ పత్రాలు సృష్టించడం, చట్టాన్ని ఉల్లంఘించడం సహా మొత్తం 16 నేరాలు వారిపై మహారాజ్ గంజ్ జిల్లా పోలీసులు నమోదు చేశారు. కూల్చివేతల ఆదేశాలు ఇచ్చిన ఆనాటి జిల్లా కలెక్టర్ అమర్నాథ్ ఉపాధ్యాయ, అడిషనల్ కలెక్టర్ కుంజ్ బిహారీ అగర్వాల్, మహారాజ్ గంజ్ మునిసిపల్ అధికారి రాజేష్ జైస్వాల్, ఎస్పీ మణికాంత్ అగర్వాల్, ఇతర ఇంజనీర్లు, స్థానిక ఎస్ఐ, ఇతర అధికారులను నిందితులుగా ఎఫ్ ఐ ఆర్ పేర్కొన్నది. సీనియర్ జర్నలిస్ట్ మనోజ్ తిబ్రేవాల్ ఆకాష్‌కు చెందిన రెండంతస్తుల ఇల్లు అక్రమంగా కూల్చివేశాలన్న ఘటనలో బాధ్యులపై చర్యలు చేపట్టాలంటూ సుప్రీంకోర్టు గత ఏడాది నవంబర్లో యూపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మనోజ్ ఆకాష్‌కు 25 లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని తీర్పులో పేర్కొన్నది. బుల్డోజర్ న్యాయం చెల్లుబాటు కాదు, ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు అంటూ యోగి సర్కారుకు స్పష్టం చేసింది.

**ఏం జరిగింది?**

2019 సెప్టెంబరు 13వ తేదీన మహారాజ్ గంజ్ పట్టణంలోని జర్నలిస్టు తిబ్రేవాల్ ఇంటిని అధికారులు అక్రమంగా కూల్చివేయడం వివాదానికి దారితీసింది. లీగల్ నోటీసులు ఇవ్వకుండా నష్టపరిహారం చెల్లించకుండా కొన్ని నిమిషాల వ్యవధిలో బుల్డోజర్‌తో ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఇంటితోపాటు అందులోని మెడికల్ షాప్ కూడా పూర్తిగా ధ్వంసం అయింది. నగదు, ఇతర విలువైన వస్తువులు తీసుకోనివ్వకుండా తన తల్లిని, గర్భంతో ఉన్న వదినను పోలీసులు బలవంతంగా బయటకు పంపారని తిబ్రేవాల్ ఆరోపించారు. ఇంటి జాగాలో కేవలం ఐదు అడుగులు మాత్రమే ఆ రహదారి విస్తరణలో పోతుందని అధికారులు తొలుత చెప్పారని, ఒక రాత్రిలో ప్లాన్ అంతా మార్చేసి ఇంటినంతా కూల్చివేశారని ఆయన పేర్కొన్నారు. రహదారి విస్తరణకు సంబంధించి అధికారులు, అవినీతి, ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారని అందువల్లే ముందు అనుకున్న ప్లాన్ మారిందని చెప్పారు.

# జర్నలిస్టు వేణుగోపాల్‌పై దాడికి ఖండన

ఇటీవల హైదరాబాద్ బుక్‌ఫెయిర్‌లో వీక్షణం బుక్‌స్టాల్ లోనికి కొందరు జొరబడి అక్కడ విక్రయిస్తున్న తిరుపతి బౌద్ధ క్షేత్రమే అనే వాదనతో ఉన్న ఒక పుస్తకం పై అభ్యంతరం వ్యక్తం చేసి దౌర్జన్యానికి దిగారు. ఆ పుస్తకం వీక్షణం సంస్థ ప్రచురించింది కాదు. ఆ పుస్తకం ప్రతులు అనేక స్టాల్సులో లభ్యం అవుతున్నాయి. ఈ విషయంపై వివరణ ఇస్తున్న ప్రసిద్ధ పాత్రికేయుడు వీక్షణ ఎడిటర్ ఎం వేణుగోపాల్‌ను ఆ వ్యక్తులు దురుసుగా తూలనాడడం, దూషించడంతో పాటు బెదిరించారు. ఆ సంఘటన వీడియోగా రూపొందించి తాజాగా వైరల్ చేశారు. ఆయనను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున బెదిరింపులకు పాల్పడుతూ ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తోంది. వేణుగోపాల్ పై జరిగిన ఈ దాడిని నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ తెలంగాణ శాఖ కన్వీనర్ ఎంఏ రవూఫ్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి దాడులను ఎంత మాత్రం సహించబోమని దీనికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# మరణంలోనూ స్ఫూర్తి నింపిన జర్నలిస్టు మురళీకృష్ణ




నగరానికి చెందిన ఓ జర్నలిస్టు తాను మరణిస్తూ మరికొందరికి కొత్త జీవితాలను ప్రసాదించాడు. అవయవ దానం చేసి నలుగురి జీవితాల్లో వెలుగులు నింపాడు. తన మరణంతో అవయవాలను దానం చేసి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రయత్నించాడు. ఇంటి పెద్దను కోల్పోయిన ఆ జర్నలిస్టు కుటుంబం మరో నాలుగు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చి సమాజంలో అందరికీ స్ఫూర్తిదాయకమైంది. వివరాల్లోకి వెళితే సింహాచలం విలేకరిగా పలు పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసిన మురళీకృష్ణ ఈనెల డిసెంబరు 14వ తేదీ ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంట్లో ఒక కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద జారిపడి స్పృహ కోల్పోయాడు. మెదడులో తీవ్రంగా రక్తస్రావం సంభవించడంతో ఆయన్ని నగరంలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. అతని రక్షించడానికి వైద్యులు రెండు రోజులపాటు ఎంతో శ్రమించారు.



అయినప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించటంతో బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్యులు ప్రకటించారు. ఆ తర్వాత అవయవ దానంపై వైద్య బృందం వారి కుటుంబ సభ్యులైన భార్య కుమార్తె కుమారుడు బంధువులకు అవగాహన కల్పించారు దీంతో వారు అంగీకారం తెలిపారు. ఈ విషయమే రాష్ట్ర జీవన్దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబుకు సమాచారం ఇవ్వగా ఆయన అవయవాలు సేకరించేందుకు అనుమతులను జారీ చేశారు. మురళి నుంచి రెండు కిడ్నీలు, కాలేయం, గుండెను వైద్య బృందం సేకరించింది. ఆ అవయవాలను జీవన్‌దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియారిటీ జాబితాను అనుసరించి ఇతరులకు కేటాయించారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి నగర పోలీసు శాఖ సహకారంతో అవయవాలను ఇతర ఆస్పత్రులకు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర జీవన్‌దాన్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రాంబాబు ఆసుపత్రికి చేరుకొని మురళీకృష్ణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులు మురళీకృష్ణ అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలు అందజేశారు. ప్రశంసా పత్రాన్ని ఇచ్చారు. చనిపోతూ మరో నలుగురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. మురళి కృష్ణ ప్రజాశక్తిలో పదేళ్లుగా సేవలందించారు.

## లా ప్రాక్టీస్ చేస్తూ జర్నలిస్టుగా కొనసాగరాదు!

ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు పార్ట్ టైం గా కానీ ఫుల్ టైం కాగానే ఏకకాలంలో జర్నలిస్టులుగా పనిచేయరాదని బార్ కౌన్సిలర్ ఆఫ్ ఇండియా డిసెంబరు 17వ తేదీ సుప్రీంకోర్టుకు తెలియజేసింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలోని 49వ నిబంధనను బీసీఐ ఉటంకించగా జస్టిస్ అభయ్ ఎస్ ఒకా, జస్టిస్ మన్మోహన్లతో కూడిన ధర్మాసనం పరిగణాలలోకి తీసుకుంది మహమ్మద్ కమ్రాన్ అనే న్యాయవాది వేసిన పిటీషన్ విచారణ సందర్భంగా ఈ అంశం తెరపైకి వచ్చింది. కమ్రాన్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూనే ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పనిచేస్తున్న విషయం కోర్టు దృష్టికి వచ్చింది. జర్నలిజం పూర్తిగా వదిలి పెట్టానని, న్యాయవాదిగానే కొనసాగుతున్నానని కమ్రాన్ అఫిడవిట్ దాఖలు చేశారు.



GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT :: HYDERABAD

From,
The Spl. Commissioner,
Information & Public Relations Dept.,
A.C. Guards, Hyderabad.

To,
The Managing Director,
TGSRTC,
Hyderabad.

**Letter No. 003491/MR/2024, date:24.12.2024.**

Sir,

Sub:- I&PR Dept., - Media Relations Section – Extension of the validity period of the existing State and District Journalists bus passes from 01.01.2025 for a period of (3)months i.e upto 31.03.2025– Reg.
Ref:- Govt.Memo.No.6653/I&PR/2024, dated: 24.12.2024, E.O. Spl. Secretary to Government, GA (I&PR) Department
***

I am to inform that the validity of accreditation cards issued to the working journalists is going to expire on 31.12.2024. The Special Committee constituted for reviewing the Telangana Media Accreditation Rules -2016 issued vide G.O. Rt. No. 1395 GA (I&PR) dated: 18.10.2024 is submitting their recommendations shortly.

After issue of government orders with fresh guidelines the I&PR department shall issue notification inviting working journalists to apply online for issuing the accreditation cards.

To avoid inconvenience for the working journalists, the validity of accreditation cards is being extended for a period of (3) months i.e. upto 31.03.2025.

Therefore, I request you to extend the validity period of all the existing State and District Journalists bus passes from 01.01.2025 for a period of (3) months i.e. upto 31.03.2025.

Yours Faithfully
Sd/- Dr. S. Harish
Spl. Commissioner

Copy to
The Chairman, Media Academy of Telangana State for Information.
The Regional Joint Director, Multi Zone-I & Multi Zone-II for information.
All the DPRO's in the State for information and necessary action.

// F.B.O//

Addl. Director (FAC)

# తెలంగాణ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడుపు పొడిగింపు

తెలంగాణ జర్నలిస్టుల అక్రిడిటేన్ల గడవు 2024 డిసెంబరు 31వ తేదీతో ముగిసిపోతోంది. తెలంగాణ ప్రభుత్వం మీడియా అక్రిడిటేన్ నిబంధనలు – 2016 జీవోను సమీక్షించి సిఫారసులు చేసేందుకు వీలుగా అక్టోబరు 18వ తేదీ ఒక కమిటీని నియమించింది. ప్రభుత్వం సరికొత్త మార్గదర్శకాలు రూపొందించి ఉత్తర్వులు జారీ చేసిన అనంతరం వర్కింగ్ జర్నలిస్టులు సమాచార శాఖకు అన్‌లైన్ ద్వారా అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సమాచార శాఖ జారీ చేసిన లేఖలో పేర్కొంది. వర్కింగ్ జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూసేందుకు వీలుగా అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును మరో మూడు నెలల పాటు అంటే 2025 మార్చి 31వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు సమాచార శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నది. అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు దృష్ట్యా రాష్ట్రకేంద్రం, జిల్లాలలో జర్నలిస్టుల బస్‌పాసులను పొడిగిస్తున్నట్లు సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ డాక్టర్ ఎస్.హరీష్ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# సారీ సహనం కోల్పోయా

## జాతీయ మీడియాకు క్షమాపణలు చెప్పిన సిబి ఆనంద్

జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు చెప్పారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ సివి ఆనంద్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ క్రమంలో ఆయనను కొన్ని విషయాలపై ప్రశ్నించగా నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. అనంతరం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సిపి ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ప్రెస్ మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనాన్ని కోల్పోయానని పరిస్థితులు ఎలా ఉన్నా సమయమనం పాటించాల్సి ఉంటుందని, తాను చేసింది పొరపాటుగా భావిస్తున్నానని ఆ వ్యాఖ్యలను వెనక్కు తీసుకుంటున్నట్టు చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో అంజిరెడ్డి మృతి



పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గాదె అంజిరెడ్డి రోడ్డు ప్రమాదంలో జనవరి 12న మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం నేటి సూర్య దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్నారు. అందిన సమాచారం మేరకు పిడుగురాళ్ల నుండి చిలకలూరిపేట వైపు కారులో వస్తుండగా నరసరావుపేట సమీపంలోని రావిపాడు వద్ద కారు చెట్టును ఢీకొనడంతో అంజిరెడ్డి అక్కడికక్కడే దుర్మరణం పాలైనట్లు తెలిసింది. అంజిరెడ్డి మృతికి పలువురు జర్నలిస్టులు సంతాపం ప్రకటించారు. అంజిరెడ్డి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పల్నాడు జిల్లా కన్వీనర్, ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు బి.ఎన్.ప్రసాదరావు సంతాపం ప్రకటించి ఆయన కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేశారు.




# వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం ఫెడరేషన్ లక్ష్యం

జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని వారి ప్రయోజనాల పరిరక్షణ విషయంలో నిబద్ధతతో వ్యవహరిస్తామని ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. విశాఖపట్నంలో జనవరి 11న అక్కయ్య పాలెం జంక్షన్లోని ఒక ప్రైవేట్ హోటల్లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్,ఏపీ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా శాఖల కార్యవర్గ సభ్యుల సంయుక్త సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ పాటు పడుతోందని చెప్పారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం, అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జర్నలిస్టుల పిల్లలకు ఉపకారవేతనాలు ఇస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలమేరకు త్వరలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టి రక్షణ కల్పించాలని, వెంటనే జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీలు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేసారు. అనంతరం కార్యవర్గ సభ్యులకు సంక్రాంతి సందర్భంగా మిఠాయిలు, బహుమతులు పంపిణీ చేసారు. ఇందుకు సహకరించిన విమల ఇన్ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ షేక్ సలీంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ ఎ.సాంబశివరావు, కోశాధికారి బి. సీతారామమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కె.మదన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎస్ జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న గంట్ల శ్రీనుబాబును ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## శాయంపేట విలేకరి తిలక్ బాబు మృతి



నవ తెలంగాణ దినపత్రిక హనుమకొండ జిల్లా శాయంపేట మండల విలేకరిగా పనిచేస్తున్న బాల్నే తిలక్ బాబు (52) డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. తిలక్ బాబు మృతి వారి కుటుంబీకులకు తీరని లోటు అని తిలక్ మృతి పట్ల నేషనల్ అలయన్స్ జర్నలిస్ట్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎ. రవూఫ్ హైదరాబాద్ నుంచి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# అనిశ్చిత వాతావరణంలో జర్నలిస్టులు



ఎ.కొండబాబు

భారతదేశంలోని జర్నలిస్టులు ఒక అనిశ్చిత వాతావరణంలో ప్రమాదకర పరిస్థితులలో పనిచేస్తున్నారు. తరచుగా జర్నలిస్టులు భద్రతా పరమైన ముప్పును ఎదుర్కొంటున్నారు ''ఇండియా ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఇనిషియేటివ్'' సమన్వయకర్త సుహాస్ చక్మా తన వార్షిక నివేదిక లో సభ్య సమాజం విస్తుపోయే వివరాలను తెలియ చేసారు. వారు తన నివేదికలో పొందుపరిచిన వివరాలను పరిశీలిస్తే..

"''2015లో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల్లో 76% మంది హత్యలకు గురైనారు.

ఇందులో వృత్తిపరంగా వివిధ సందర్భాలలో సంచలన సమాచారాన్ని బయ్యట పెట్టినందుకు రాజకీయ పరమైన పగ ప్రతీకారాలతో హత్యలకు గురైనవారిలో జర్నలిస్టులే అధికులు అని ఒక అధ్యయనం వెల్లడించింది.

ఈ నివేదిక జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రమాదాల తీవ్రతను సూచిస్తుంది. '

ఈ జర్నలిస్ట్ హత్యలలో 56% హత్యలు పేరున్న రాజకీయ పక్షాల నాయకులు సామాజిక సమూహాలు పాల్పడ్డాయి. 7% హత్యలు వివిధ నేర ముఠాలు చేశాయి అని గణాంకాలు చెపుతున్నాయి.

జర్నలిస్టులపై జరిగిన దాడుల గత చరిత్ర ఇలా వుంటే...

వర్తమానంలో జర్నలిస్టులపై జరిగిన దాడులు జరిగిన హత్యలకు సంబందించి నమోదైన గణాంకాలు పరిశీలిస్తే....

పాత్రికేయులు ఎంత ప్రాణాంతక పరిస్థితులలో పనిచేస్తున్నారో సమాజానికి అర్థం అవుతుంది 2024 లోజర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగాయి. వృత్తి నిర్వహణలో కొందరు ప్రాణాలను సైతం కోల్పోతున్నారు. ఈ క్రమంలోనే 2023లో ఐదుగురు జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. దేశవ్యాప్తంగా 226 మందిపై ప్రభుత్వ సంస్థలు, సంఘ వ్యతిరేక వ్యక్తులు, నేరస్తులు జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని వివిధరకాలుగా ఇబ్బందులకు గురి చేశారు.

చంపబడిన జర్నలిస్టుల వివరాలు రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే..

ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు, అస్సాం, మహారాష్ట్ర, బీహార్‌లలో ఒక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 54 మంది జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. ఆ తర్వాత పశ్చిమ బెంగాల్(25), మణిపూర్(22), యూపీ(20), కేరళ(16), జార్ఖండ్(11), మహారాష్ట్ర, తెలంగాణ(8) చొప్పున హత్యలు, దాడులు జరిగాయి

అస్సాం, బీహార్, మధ్యప్రదేశ్(7 చొప్పున), ఛత్తీగఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ అండ్ కశ్మీర్, కర్ణాటక, ఒడిశా(5 చొప్పున), ఏపీ, హర్యానా(4 చొప్పున), పంజాబ్(3), త్రిపుర(2), తమిళనాడు, రాజస్థాన్, ఉత్తరాఖండ్(ఒక్కరు చొప్పున) దాడులకు హత్యలకు గురి అయ్యారు.

ఇక దేశవ్యాప్తంగా 30 మంది మహిళా జర్నలిస్టులు అనేక వ్యవహారాల్లో టార్గెట్ చేయబడుతున్నారని నివేదిక తెలిపింది.

ఢిల్లీలో అత్యధికంగా 12 మంది, కేరళ, మణిపూర్(5 మంది చొప్పున), పశ్చిమ బెంగాల్(3), పంజాబ్(2), ఒడిశా, తెలంగాణ, యూపీ(ఒక్కరు చొప్పున) మహిళా జర్నలిస్టులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. వీరిలో ముగ్గురు అరెస్ట్ లేదా నిర్భంధానికి గురికాగా, తొమ్మిది మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఇంకా కొందరిపై వ్యక్తిగతంగా దాడి చేయడం, ఇళ్లపై దాడులు వంటి సంఘటనలు కూడా ఉన్నాయని నివేదిక తెలిపింది.

'భారత్‌లో సామాజిక ప్రయోజనం కోసం సత్యనిష్టతో పాత్రికేయ వృత్తిని అవలంబించే వారి ప్రాణాలకు భద్రత కరువైంది

సమాజంలోని రాజకీయ సామాజిక వ్యాపార వర్గాల నుండే కాక అధికార వర్గం నుండి కుడా అత్యంత ప్రాణాంతక క్రూర దాడులకు నిత్యం గురి అవుతూ జర్నలిజం దేశంలోఅత్యంత ప్రమాదకరమైన వృత్తిగా మారింది" అన్నారు.

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంలా వ్యవహరించే పత్రికా టివి వ్యవస్థ పై జరుగుతున్న దాడులు చూస్తుంటే ప్రజాస్వామ్యానికి నియంతృత్వ వ్యవస్థ నుండి ఎదురైనా మొదటి హెచ్చరిక లా వుంది అనిఇండియా ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఇనిషియేటివ్ సమన్వయకర్త సుహాస్ చక్మా ఒక నివేదికలో విమర్శించారు.

ఎడిటర్స్ గిల్డ్ నివేదికల ప్రకారం

జనవరి 5, 2024: ప్రభాత్ ఖబర్ చీఫ్ ఎడిటర్ మిస్టర్ అశుతోష్ చతుర్వేదిపై జార్ఖండ్ పోలీసులు469, 501, 502 సెక్షన్లు కింద ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్.ఐ.ఆర్) నమోదు

చేశారన్న వార్తలను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది రెసిడెంట్ ఎడిటర్ శ్రీ విజయ్ కాంత్ పాఠక్, అలాగే రాజీవ్ ఝువార్, మిస్టర్ జోగేంద్ర తివారీ దాఖలు చేసిన ఫిర్యాదుకు ప్రతిస్పందనగా. డిసెంబర్ 29, 2023: 24 న్యూస్ అనే టెలివిజన్ ఛానల్ రిపోర్టర్‌పై విద్యార్థుల నిరసనకు సంబంధించి కేరళ పోలీసులు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఎఫ్ఐఆర్) నమోదు చేయడం పైఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్ర నిరసన వ్యక్తం చేసింది

ఫిబ్రవరి 10, 2024: శుక్రవారం పూణె నగరంలో సీనియర్ జర్నలిస్ట్ మిస్టర్ నిఖిల్ వాగ్లేపై జరిగిన దాడిని ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండించింది.

ఫిబ్రవరి 22, 2024: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఒక టీవీ జర్నలిస్టుపై పార్టీ కార్యకర్తలు గుంపులు గుంపులుగా భౌతిక దాడికి పాల్పడ్డారు.

ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో జరిగిన సంఘటనపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది.

ఫిబ్రవరి 20, 2024: పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ నుండి రిపబ్లిక్ బంగ్లా టివి ఛానల్ పనిచేస్తున్న టీవీ జర్నలిస్ట్‌ని సోమవారం అరెస్టు చేయడంపై ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది.

సున్నితమైన రాజకీయ అంశాలు, నేర కార్యకలాపాలపై నివేదించడం వల్ల జర్నలిస్టులు ఎదుర్కొనే ప్రమాదాలను పై సంఘటనలు తెలియ చేస్తున్నాయి.

భారతీయ జర్నలిస్టులు ఎంత ప్రమాదకర పరిస్థితులలో వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్నారో పై ఘటనలు నొక్కి చెబుతున్నాయి

ముఖ్యంగా అవినీతి, నేరాలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై నివేదించే సమాచారం వారిని మరిన్ని ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్నాయి.

వాస్తవ పరిస్థితులు ఇలా వుండగా

తెలంగాణా లోని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యూచువల్లి ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీకి 2006–2008 మధ్య జర్నలిస్ట్ గృహ వసతి కోసం కేటాయించిన 72 ఎకరాలకు సంబందించి తుది తీర్పులో "రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగు స్తంభాలుగా నిలిచే శాసన, కార్యనిర్వహక, న్యాయం, మీడియా వ్యవస్థలు కలిసి స్వప్రయోజనాల రక్షణలో భాగంగా విలువైన ప్రభుత్వ ఆస్తులను స్వంతం చేసుకోవాలి అని కుట్ర చేసారు. జర్నలిస్టులు తమ తమ వృత్తిపరమైన బాధ్యతల నుండి తప్పుకోవటానికి లేదా సమాజంలో జరిగే తప్పులను కప్పిపుచ్చుడానికి సిద్దం అయ్యారు. ప్రజాస్వామ్యానికి మూడు స్తంభాల వంటి వ్యవస్థలలో జరిగే తప్పులకి అనుకూలంగా ఉన్నారని "జస్టిస్ ఖన్నా తన పరిశీలన గా చెప్పుకొచ్చారు.

కానీ పై ఘటనలు పరిశీలించి చూస్తే జస్టిస్ ఖన్నా పరిశీలనకు పూర్తి విరుద్ధంగా వాస్తవ పరిస్థితులు వున్నాయి

కాబట్టి దయచేసి గౌరవ సుప్రీం కోర్టు వారు సమాజంలో పాత్రికేయుల వాస్తవ స్థితిగతులను దృష్టి లో పెట్టుకుని మానవీయ దృష్టి లో పెట్టుకుని..ఆర్టికల్ 15 (4), ఆర్టికల్ 16(4) ప్రకారం ప్రత్యేక సమూహంగా గుర్తించి మా హక్కులను పరిరక్షిస్తూ.. మా జీవన స్థితి గతులను మెరుగు పరిచేందుకు అవసరమైన కనీస అవసరాలు అయిన గృహవసతి కల్పించేందుకు ప్రభుత్వాలకు అవకాశాలు కల్పిస్తూ జస్టిస్ ఖన్నా జస్టిస్ దీపాంకర్ భట్ ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును పున పరిశీలించి ...పాత్రికేయ సమాజానికి తగు న్యాయం చెయ్యాలని ప్రార్దిస్తున్నాం!!

2015లో జగేంద్ర సింగ్ మరణం

2015 నుండి జర్నలిస్టులపై జరిగిన హత్యా ప్రయత్నాలలో మొదటిది జగేంద్ర సింగ్ అనబడే వ్యక్తి పై జరిగింది. ఇతను ఒక జర్నలిస్ట్ ఫ్రీలాన్సర్, జూన్ 2015లో పోలీసులు చేసిన క్రూర దాడిలో తీవ్రమైన కాలిన గాయాలతో మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రికి సంబంధించిన అక్రమ ఇసుక తవ్వకాల కేసుపై ఆయన పనిచేస్తున్నారు .

2016లో ఉత్తరప్రదేశ్‌లో జనసందేశ్ టైమ్స్ రిపోర్టర్ కరుణ్ మిశ్రా, ఈశాన్య రాష్ట్రమైన బీహార్‌లో హిందుస్థాన్ రిపోర్టర్ రంజన్ రాజ్‌దేవ్ హత్యకు గురయ్యారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై వారి పని ఫలితంగా మోటార్‌సైకిళ్లపై వచ్చిన అగంతకులు ఈ ఇద్దరూ జర్నలిస్టులను కాల్చి చంపారు.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని న్యూస్ వరల్డ్ లోకల్ టీవీ ఛానెల్ కోసం ఇసుక మాఫియా సమాచారాన్ని కవర్ చేస్తున్న సందీప్ శర్మ అనే రిపోర్టర్‌ను 2018 మార్చిలో ఉద్దేశపూర్వకంగా అతనిని తన వాహనం నుండి బలవంతంగా కిందకి దింపి డంపర్–ట్రక్కుతో గుద్ది హత్య చేశారు.

కాంపు మెయిల్ స్థానిక వార్తాపత్రికలో రిపోర్టర్‌గా పని చేస్తున్న శుభం మణి త్రిపాఠి 2020 జూన్‌లో ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఇసుక మాఫియా అక్రమ దోపిడీ కేసులపై పరిశోధనాత్మక కథనాలు ప్రచురించి నందున తనను లక్ష్యంగా చేసుకోవచ్చని ఆందోళన వ్యక్తం చేసిన అతి కొద్ది కాలంలో కాల్చి చంపబడ్డాడు.

ఇసుక మాఫియాపై సంచలన కథనాలను ప్రచురించిన ఫ్రీలాన్స్ రిపోర్టర్ సుభాష్ కుమార్ మహ్తోను మే 2022లో బీహార్‌లోని తన ఇంటి వెలుపల నలుగురు గుర్తుతెలియని హంతకులు తలపై కాల్చి చంపారు.

6 ఫిబ్రవరి 2023 అక్రమ భూమికి సంబంధించిన రియల్ ఎస్టేట్ లాబీయిస్ట్

అక్రమాలను వెలికి తీసిన పుణ్యానికి పరిశోధనాత్మక పాత్రికేయుడు శశికాంత్ వారిషే నీ నడి రోడ్డులో జరిగిన దాడిలో తగిలినగాయాలతో మరణించారు.

2014 నుండి జర్నలిజంకు సంబంధించి హత్యకు గురి కాబడిన వారిలో మరో 15 మంది జర్నలిస్టులు అవినీతి, వ్యవస్థీకృత నేరాలు, ఎన్నికలు, మావోయిస్టుల తిరుగుబాటుకు సంబంధించిన కథనాలను రూపొందించినందుకు రాజకీయ సామాజిక ఆర్థిక అరాచక శక్తులకు లక్ష్యంగా మారి హత్య చేయబడ్డారు.

చనిపోయిన 28 మందిలో మహిళ. గౌరీ లంకేష్ ఒకరు. బడుగు బలహీన బాధిత ప్రజల కోసం పని చేస్తున్న గౌరీ లంకేష్ కర్ణాటకలో అధికార పార్టీ కోపానికి గురి అయ్యి చాలా విధాలుగా హింసాత్మకమైన ఆన్‌లైన్ వేధింపులకు గురైన తర్వాత ఆమె సెప్టెంబర్ 2017లో బెంగుళూరులోని తన ఇంటి వెలువల అరాచక శక్తులుచే కాల్చి చంపబడింది.

ఈ వివరాలు అన్నీ రిపోర్టర్స్ విత్ ఔట్ బోర్డర్ అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ తన వార్షిక నివేదికలో పొందు పరిచింది. 2023 వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో 180 దేశాలలో భారతదేశం 161వ స్థానంలో ఉండటం చాలా దురదృష్టకరమైన విషయం.

# ఆంధ్రప్రదేశ్‌లో అక్రిడిటేషన్ సౌకర్యం పొడిగింపు

GOVERNMENT OF ANDHRA PRADESH
DEPARTMENT OF INFORMATION AND PUBLIC RELATIONS::VIJAYAWADA
***

Memo No. 005222/MR/2024 Dated:31.12.2024

Sub:-I&PR Dept.,- Media Relations Section- Extension of Validity of accreditations for 2 months from 01.01.2025 to 28.02.2025- Instructions- Issued- Reg.

Ref:- 1) Letter No.005222/MR/2024 dt:24.12.2024 addressed to the Government.
2) Letter No.005222/MR/2024 dt:30.12.2024 addressed to the Government.

****

It is to inform that, Official Committee has prepared the new accreditation rules, 2025 with the guidance and consultation the Hon'ble Minister for Information and Public Relations & Housing and the final draft has been submitted to the Government for the perusal and issuing the new Guide lines for accreditation for journalists.

In the process of issuance of the new Accreditation Rules 2025 the proposals are in active consideration and the final orders are awaited from Government. In view of the above circumstances, in the reference 2nd cited, Government have been requested to extend validity of the accreditation cards for further period of Two months i.e., from 01.01.2025 to 28.02.2025 to avoid inconvenience to the working Journalists as desired by the Hon'ble Minister for I&PR and Housing, the Government has permitted to extend the validity of existing media accreditation cards to the Media representatives for 2 months.

Therefore, all the DIPROs are instructed to take necessary action for extending validity of existing accreditation cards for a period of 2 months temporarily i.e., from 01.01.2025 to 28.02.2025 or till the issue of new accreditation cards whichever is earlier to the existing accredited Journalists who are presently working, after obtaining the list from the concerned Heads of Organizations. In this connection a press note have to be issued accordingly by all concerned officers.

For Director

To
The DIPROs in the State.
Copy to the Regional Joint Directors in the State.

ఆంధ్రప్రదేశ్‌లో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులను రెండు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సమాచార శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్రిడిటేషన్ నియమనిబంధనలను రూపొందించేందుకు ఏర్పాటుచేసిన అధికారిక కమిటీ ముసాయిదాను రూపొందించింది. ప్రభుత్వ ఆమోదం కోసం ముసాయిదా మార్గదర్శకాలను పంపించారు. ఈ లోపుగా జర్నలిస్టులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు వీలుగా అక్రిడిటేషన్ల గడువును మరో రెండు నెలల పాటు పొడిగించారు. 2025 ఫిబ్రవరి 28వ తేదీ వరకు పాత అక్రిడిటేషన్లు చెల్లుబాటవుతాయి. ఈ మేరకు అన్ని జిల్లాల డిపిఆర్‌వో కార్యాలయాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాచార శాఖ డైరెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను ఆయా మీడియా సంస్థల కార్యాలయాల నుంచి తెప్పించుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమాచార శాఖ డైరెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.



# కర్నూలు కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల ధర్నా

కర్నూలు జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులకు పోలీస్ అధికారులు నోటీస్‌లు ఇవ్వడం హేయమైన చర్య ఇలాంటి నోటీసులు ఇవ్వడం పోలీసులు మానుకోవాలని పత్రిక స్వేచ్ఛను హరించడం తప్ప ఇంకొకటి కాదని ఏపీడబ్ల్యూజేఎఫ్, జర్నలిస్టుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోరంట్లప్ప, కె.బి శ్రీనివాసులు,జిల్లా కన్వీనర్ నాగేంద్ర, ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డి.హుస్సేన్, సీనియర్ జర్నలిస్టు సత్యనారాయణ గుప్తా,సాక్షి బ్యూరో రవి వర్మ, ఎన్. టివి కరస్పాండెంట్ చంద్రశేఖర్, టివి 9 కరస్పాండెంట్ నాగిరెడ్డి, సాక్షి కరస్పాండెంట్ లోకేష్, వార్త స్టాఫ్ రిపోర్టర్ రవి ప్రకాష్, సీనియర్ జర్నలిస్టులు నీలం సత్యనారాయణ, అవినాష్‌లు మాట్లాడుతూ గత నెల ఆదోని, కర్నూలు పత్తికొండలో పని చేస్తున్న వివిధ పత్రికల జర్నలిస్టులు రాసిన వార్తలకు నోటీసులను ఇచ్చారు.అదోనిలో వన్ టౌన్ పోలీసులు మామూళ్లు వసూళ్లు చేస్తున్నారని ప్రజాశక్తి దినపత్రికలో రాసిన వార్తకు స్టాఫ్ రిపోర్టర్ వినయ్ కుమార్ కు ఆదోని వన్ టౌన్, ఆదోని రూరల్ పోలీసులు నోటీసులు ఇచ్చారు.అలాగే కర్నూలు నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో నవంబర్ 11న బోరుగడ్డ అనిల్ కు మళ్ళీ రాచ మర్యాదలే శీర్షికతో రాసినందుకు వార్త దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ రవి ప్రకాష్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఆలూరులో టివి 9, పత్తికొండలో ఆంధ్రప్రభ, హంస వాయిస్, విశాలాంధ్ర, జర్నలిస్టులకు నోటీసులు ఇచ్చారు. నేడు పోలీసులే కిడ్నాపర్స్ అవతారం ఎత్తి అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో రాసిన వార్తకు సాక్షి జర్నలిస్ట్ కె.బి శ్రీనివాసులుకు పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు

## అక్రమ కేసులు బనాయించడం అన్యాయం

చేయడం బెదిరింపులకు గురిచేయడం తప్ప ఇంకొకటి కాదు. ఇదే వార్తను పలు రకాల చానల్స్, పత్రికలలో ప్రచురణ జరిగింది.కానీ కేవలం సాక్షి జర్నలిస్టుల పై కేసులు నమోదు చేయడం టార్గెట్ చేయడం భయభ్రాంతులకు గురిచేయడం తప్ప ఇంకొకటి కాదన్నారు. వాస్తవాలు రాసిన జర్నలిస్టులకు నోటీసులు ఇవ్వడం అంటే ప్రజల గొంతు పత్రిక స్వేచ్ఛను హరించడం తప్ప ఇంకొకటి కాదన్నారు. వాస్తవాలు రాస్తున్న జర్నలిస్టులను బెదిరింపులకు గురిచేయడం కోసమే ఇలాంటి నోటీసులు ఇస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇలాంటి ధోరణిని పోలీసు అధికారులు అనుసరించడం విచారకరం. వార్తలు రాసిన వాటిపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం మానేసి పత్రిక గొంతు నొక్కడం సమంజసం కాదని తెలిపారు. జర్నలిస్టుల రక్షణ కోసం పోలీసులు హామీ ఇచ్చేలా వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తక్షణమే ఇలాంటి చర్యలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ ఘటనలపై జర్నలిస్ట్ సంఘాలు తీవ్ర ఆందోళనలో చేస్తున్నారని రాబోవు రోజుల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం డిఆర్వో వెంకట నారాయణమ్మకు వినతిని అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ కో కన్వీనర్ రమేష్, సీనియర్ జర్నలిస్టులు రాజశేఖర్ నాయుడు, శ్రీనాథ్ రెడ్డి, విజయ్ కుమార్, శివశంకర్, ఉరుకుంద రామకృష్ణ, ప్రతాప్, శ్రీనివాసులు, విజయ కరణ్, దామోదర్, అనిల్, శేఖర్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ వెంకటాద్రి నాయుడు మృతి

గుత్తి పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన సీనియర్ రిపోర్టర్ వెంకటాద్రి నాయుడు డిసెంబర్ 17వ తేదీ అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సీనియర్ రిపోర్టర్ వెంకటాద్రి నాయుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా అనంతపురంలో వైద్యం చేయించుకుంటున్నారు. ఆయన డిసెంబరు 17వ తేదీ మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. వెంకటాద్రి నాయుడు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షఫీ, ఆర్ రామాంజనేయులు సంతాపం తెలియజేశారు.

## హిందూపురం విలేకరి ప్రసాద్ కన్నుమూత

హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మల్లికార్జున ప్రసాద్ డిసెంబరు 12వ తేదీ మృతి చెందారు. వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ స్నేహపాత్రుడు. స్థానికంగా జర్నలిస్టులతోనే కాక అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవాడు. మరణించిన ప్రసాద్ కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మృతి పట్ల స్థానిక జర్నలిస్టులు ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు షఫీ, ఆర్ రామాంజనేయులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



విలేకరిగా విధులు నిర్వహించిన తులసీ రాఘవ డిసెంబరు 18వ తేదీ అకాల మృతి చెందారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే వర్చ్యూరులోని విలేకరులందరూ ఆయన ఇంటికి వెళ్ళి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతితో ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడింది.

## సీనియర్ జర్నలిస్టు తులసి రాఘవ మృతి

పాత్రికేయ వృత్తిలో 17 సంవత్సరాలుగా ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, వార్త, సూర్య, కాకతీయ, మనం దినపత్రికల్లో పర్చూరుకు తులసీ రాఘవ మృతి పట్ల పర్చూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కన్వీనర్ వెంకట్ సంతాపం తెలియజేశారు.

## సీనియర్ విలేకరి తల్లం ప్రసాద్ మృతి

మైదుకూరు సీనియర్ పాత్రికేయుడు తల్లం వెంకట నాగ ప్రసాద్ (53) అనారోగ్యంతో డిసెంబరు 23వ తేదీ మృతి చెందారు. మైదుకూరు ఆంధ్రజ్యోతి విలేకరిగా ప్రసాద్ సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్నారు. గతంలో ఆయన పలు పత్రికలకు పనిచేశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ తిరుపతి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సౌమ్యుడిగా ప్రజలు, నాయకులు, అధికారుల అభిమానాన్ని పొందారు. ప్రసాద్ అకాల మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కడప



జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్ రాజు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## విలేకరి ఆత్మహత్య

కుటుంబ కలహాలతో న్యూస్ ఛానల్ రిపోర్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్‌పేట గ్రామానికి చెందిన సయ్యద్ రబ్బాని 36 న్యూస్ ఛానల్‌లో ఆత్మకూరు రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి వివాహమై ముగ్గురు పిల్లలున్నారు. ఈ నేపథ్యంలో భార్య సబియాతో గొడవపడడంతో ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్థాపం చెందిన రబ్బాని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ సైదులు కేసు విచారణ చేపట్టారు.



హైదరాబాద్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి ఎన్నికైన డైరెక్టర్లు



తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన హౌసింగ్ సొసైటీ నాయకత్వం



నూతన సంవత్సర సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టరును కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఫెడరేషన్ నాయకులు




మీడియాలో ఉపాధి అవకాశాలకు సంబంధించిన యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ విచ్చేసిన ఉత్తరప్రదేశ్ యువకుల బృందం




నర్సీపట్నంలో జరిగిన ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్ సర్వసభ్య సమావేశ దృశ్యం




హైదరాబాద్‌లో జనవరి 5వ తేదీ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు ఎస్.వినయ్‌కుమార్, జి.వల్లీశ్వర్, పాశం యాదగిరి, నందిరాజు రాధాకృష్ణ, వలేటి గోపీచంద్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాలనాయుడు, పుస్తక రచయిత ఎ.అమరయ్య, సభకు అధ్యక్షత వహించిన ఎన్.ఎ.జె. సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య




విజయవాడలో జరిగిన జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావు పుస్తకావిష్కరణ సభ దృశ్యం



విశాఖపట్నంలో జరిగిన ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎ, చిన్నపత్రికల సంఘం సంయుక్త కార్యవర్గ సమావేశ దృశ్యం